RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :217 శుక్రవారం , నవంబర్ 28, 2025, పేజీలు -20 వెల :5/-

# గ్లోబల్ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానికి ఆహ్వానం

## అతిథులకు లోటు రాకుండా అన్ని ఏర్పాట్లు : సీఎం రేవంత్‌రెడ్డి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీని ఆహ్వానించనున్నట్టు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌కు వచ్చే అతిథులకు ఎలాంటి లోటు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయా లని ఆదేశించారు. పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకునే విషయంలో ప్రణాళిక ప్రకారం వ్యవహరించాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఇప్పటి వరకు 2,600 మందిని ఆహ్వానించినట్టు అధికారులు ఈ సందర్భం గా సీఎంకు వివరించారు. సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర విభాగాల స్టాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. -మిగతా2లో

# ప్రజాభవన్‌లో రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో డిప్యూటీ సీఎం భట్టి కీలక సమావేశం

## సోషల్ మీడియా మార్కెటింగ్ సేవలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ఎంపీలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. గురువారం ప్రజాభవన్‌లో రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో కలిసి ఆయన కీలక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన అంశాలు, వ్యూహంపై డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా చర్చించారు. 12 శాఖలకు సంబంధించిన 47 అంశాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. -మిగతా2లో



# 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై ఇటీవల సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈమేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2015-16లో నిర్వహించిన గ్రూప్-2లో ఎంపికైన వారి జాబితాను రద్దు చేస్తూ ఇటీవల ఉన్నత న్యాయస్థానం సింగిల్ బెంచ్ -మిగతా2లో

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

**మళ్లీ గెలుస్తాం...కెసిఆర్‌ను సిఎంను చేస్తాం**
**అసలు యుద్ధం 2028లో ఉంటుంది**
**తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం..అధికారంలోకి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఎపిలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయట పెడుదామని పిలుపు నిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి.తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో మిగతా2లో

# అబద్దాలకు అంబాసిడర్ కెటిఆర్

**అబద్దపు ప్రచారాలతో ప్రజలు ఏమార్చే రకం**
**బిసి రిజర్వేషన్లపై చేస్తున్న వ్యాఖ్యలు సత్యదూరం**
**కెటిఆర్ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టిన మంత్రి సీతక్క**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 17 శాతానికి తగ్గించిందన్న బిఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలను మంత్రి సీతక్క తిప్పికొట్టారు. అబద్దపు ప్రచారాలతో ప్రజలను ఏమార్చలేరని గట్టిగా జవాబు ఇచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అబద్దాలకు అంబాసిడర్‌గా మారి కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీలు విశ్వసించరని తెలిపారు. కేటీఆర్ ప్రచారం చేస్తున్నట్లుగా బీసీల రిజర్వేషన్‌లు ఎక్కడా తగ్గలేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించి గొంతు కోసిందే బీఆర్ఎస్ అని ఆరోపించారు. -మిగతా2లో

# హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

## డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూఈ ఏడాది జూన్12వ 2లో

# ఇండస్ట్రీయల్ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇండస్ట్రీయల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు.గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే -మిగతా2లో



# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ దిమ్మతిరగాలి

## మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి పిలుపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే 29న నిర్వహించే దీక్షా దివస్' ను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికార పార్టీ తంటాలు పడుతోందని, బీసీ రిజర్వేషన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 42 శాతం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ చివరికి పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా లేకుండా చేసిందని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ బీసీలకు ద్రోహం చేయడమేనని దుయ్యబట్టారుఆరు గ్యారెంటీలను అమలుచేయలేక, ఎన్నికలకు వెళ్లే ధైర్యంలేక న్యాయస్థానం చెప్పేవరకు చేసుకుందని విమర్శించారు. 2లో

# ఎస్సీ,ఎస్టీలకు మాదిరి దివ్యాంగులకు రక్షణ

## కఠిన చట్టాలు అవసరమన్న సుప్రీం ధర్మాసనం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దివ్యాంగులకు కూడా రక్షణ కవచం ఉండాలని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. వారినికించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టుపేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ -మిగతా2లో

# ఢిల్లీలో ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

## డ్రగ్ కార్టెల్‌లో ఉన్న 50మంది నైజీరియన్ల అరెస్ట్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశరాజధాని ఢిల్లీ తెలంగాణ ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టి డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్న 50 నైజీరియన్లను పట్టుకుంది. వీరంతా వీసా గడువు ముగిసినా మనదేశంలో తిష్టవేసి కూర్చుకున్నారు. మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషిచేస్తున్న ఈగల్ పోలీసులు ఈ భారీ ఆపరేషన్లు పూర్తి చేశారు. ఢిల్లీ, గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై -2లో

# శ్రీలంకలో పోటెత్తిన వరదలు..31మంది మృతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గతవారంరోజుల నుండి కురుస్తున్న భారీవర్షాలతో శ్రీలంక అతాలకుతలమైంది. కొండచరియలు విరిగిపడటంతో పాటు వరదలు ముంచెత్తడంతో సుమారు 20మంది మరణించినట్లు అధికారులు గురువారం ప్రకటించారు. దీంతో మృతుల సంఖ్య 31కి చేరింది.కొలంబోకు తూర్పున 300 కి.మీ దూరంలో ఉన్న మధ్యప్రావిన్స్‌లోని పర్వతప్రాంతాలైన బదుల్లా, నువారా ఎలియాలో 18 మంది మరణించినట్లు ప్రభుత్వ విపత్తు నిర్వహణ -మిగతా2లో

# అబద్దాలకు అంబాసిడర్ కేటీఆర్

-మొదటిపేజీ **తరువాయి:** 2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని.. కానీ 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను తగ్గించి తడిబట్టతో బీసీల గొంతు కోసింది బీఆర్ఎస్ అంటూ విరుచుకుపడ్డారు. ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేశారని.. కానీ ఆ విధానాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. సర్పంచుల రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్రం యూనిట్‌గా కాకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. అందుకోసం ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా చెప్పిందని సుప్రీం తీర్పును మంత్రి గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి, దాని సిఫార్సు మేరకు మండలం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్ల నిర్ణయం జరిగిందన్నారు. ఆయా మండలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభాను బట్టి సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయని తెలిపారు. అందుకే కొన్ని మండలాల్లో రిజర్వేషన్లు పెరిగినట్లుగా, మరికొన్ని మండలాల్లో తగ్గినట్లుగా పైకి కనిపిస్తున్నా, స్టేట్ యూనిట్‌గా చూస్తే ఎక్కడా రిజర్వేషన్లు తగ్గలేదని వెల్లడించారు. ఏ మండలంలో కూడా రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండరాదని సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. రిజర్వేషన్ల ఖరారులో సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేశామని వివరించారు. సుప్రీం తీర్పును అపహాస్యం చేసినట్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కుల గణన చేపట్టి పక్కాగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. కుల గణనలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం, బీసీ రిజర్వేషన్లపై సన్నాయి నొక్కులు నొక్కుతోందని వ్యాఖ్యలు చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామని... అందుకోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేశామని.. జంతర్ మంతర్‌లో స్వయంగా సీఎం నేతృత్వంలో ధర్నా చేపట్టామని మంత్రి అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, కాంగ్రెస్‌ను విమర్శిస్తూ బీజేపీ బీ టీంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ అమలు చేస్తోందన్నారు. బీసీలకు 42 శాతం సీట్లు బీఆర్ఎస్ ఇస్తుందా లేదా చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

-మొదటిపేజీ **తరువాయి:** ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గొలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్దాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

## ఇండస్ట్రియల్ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదు

-మొదటిపేజీ **తరువాయి:** హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రియల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రియల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

-మొదటిపేజీ **తరువాయి:** అందుకే పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని, ఎవరు గెలిచినా తమవాళ్లే అని చెప్పుకోవడం కోసం ఈ తతంగం చేస్తోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీకి మంచి పట్టుందని, స్థానిక ఎన్నికలతో పాటు మళ్లీ అసెంబ్లీ ఎన్నికలొచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని తేల్చిచెప్పారు. 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన మోసపు హామీలను అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు అమలు చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా లారీకి 1.5 క్వింటాలు కోతలు పెట్టి వేధిస్తున్నారన్నారు. కేసీఆర్ 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారని, రేపంత్ ప్రభుత్వం మాత్రం సంఘబంద సభ్యులకే చీరెలు పంపిణీ చేస్తుండడంతో హహిళలు గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు కాలయాపన చేయడంతో గ్రామాలు నిర్వీర్యం అయ్యాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సర్వేలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు తేలిందన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.

# ఎస్సీ,ఎస్టీలకు మాదిరి దివ్యాంగులకు రక్షణ

-మొదటిపేజీ **తరువాయి:** యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది. ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణతతో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు. రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.

## గ్లోబల్ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానికి ఆహ్వానం

-మొదటిపేజీ **తరువాయి:** సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర విభాగాల స్టాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమ్మిట్‌లో స్టాళ్ల ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను సీఎంకు అధికారులు వివరించారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఒక్కో ఈవెంట్‌కు సీనియర్ ఐఏఎస్ అధికారికి బాధ్యత అప్పగించాలన్నారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన డిజైన్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్‌లో రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో డిప్యూటీ సీఎం భట్టి కీలక సమావేశం

-మొదటిపేజీ **తరువాయి:** ఈ భేటీకి కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య తదితరులు, బీజేపీ ఎంపీలు రఘునందన్ రావు, నగేష్, సీఎస్ రామకృష్ణ రావు హాజరయ్యారు.కాగా, డిసెంబర్ 1 నుంచి 19 వ తేదీ వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నారు. అయితే, ఈ సారి పార్లమెంట్ సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

## 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట

-మొదటిపేజీ **తరువాయి:** 2015 గ్రూప్–2 ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్–2పై ఇటీవల సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈమేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2015–16లో నిర్వహించిన గ్రూప్–2లో ఎంపికైన వారి జాబితాను రద్దు చేస్తూ ఇటీవల ఉన్నత న్యాయస్థానం సింగిల్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. వైట్నర్, దిద్దుబాటు ఉన్న జవాబుపత్రాల మూల్యాంకనంపై అసహనం వ్యక్తం చేసింది. తాజాగా గురువారం సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం రద్దు చేసింది.

## బతుకమ్మకుంట వ్యవహారం

-మొదటిపేజీ **తరువాయి:** ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘిం చారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి చర్యలు తీసుకో వద్దంటూ ఆయన సూచించింది. అంతేకాకుండా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ రంగనాథ్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కానీ కోర్టుకు హైడ్రా కమిషనర్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే ఇప్పటికే ఇక్కడ సుందరీకరణ పనులు సాగాయి. పూర్వవైభవం తీసుకుని వచ్చారు. ఇటీవల సిఎం రేవంత్ తదితరులు కలిసి ప్రారంభించారు.

## ఢిల్లీలో ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

-మొదటిపేజీ **తరువాయి:** దిల్లీలో అక్కడి క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ సంయుక్త బృందంలో దిల్లీ క్రైమ్ బ్రాంచ్ నుంచి వందమంది అధికారులు, ఈగల్ ఫోర్స్ నుంచి 124 మంది అధికారులు పాల్గొన్నారు. మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ తదితర 20కి పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలోనూ ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో కీలక ఆపరేషన్లు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో డ్రగ్ కింగ్‌పిన్‌లను, సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తూ డ్రగ్స్ విక్రయించే మహిళలు, మ్యూల్ ఖాతాదారులను గుర్తించింది. ముందస్తు పక్కా సమాచారంతో ఈగిల్ బృందం అక్కడి పోలీసుల సహకారంతో దీనిని చేపట్టింది. నైజీరియన్లను విచారిస్తే మరిన్ని వివరాలు రాబట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు.

## శ్రీలంకలో పోటెత్తిన వరదలు..31మంది మృతి

-మొదటిపేజీ **తరువాయి:** నిర్వహణ కేంద్రం గురువారం తెలిపింది. ఇవే ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటంతో మరో 14మంది గల్లంతైనట్లు వెల్లడించింది. వారాంతంలో కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు, పొలాలు, రహదారులను వరదలు ముంచెత్తాయి. రాళ్లు, బురద మరియు చెట్లు పట్టాలపై పడటంతో రైల్వే వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమైంది. పలు ప్రాంతాల్లో ప్యాసింజర్ రైళ్లను నిలిపివేశామని అధికారులు తెలిపారు. మరికొన్ని ప్రాంతాల్లో రోడ్లను కూడా మూసివేశామని ప్రకటించారు. వర్షాలు, ప్రతికూల వాతావరణంతో సుమారు 4,000 కుటుంబాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు విపత్తు నిర్వహణ కేంద్రం ప్రకటించింది. శ్రీలంకలో సంభవించిన ఆకస్మిక విపత్తుపై భారత్ ప్రభుత్వం విచారం వ్యక్తం చేసింది. వరద ముప్పు కారణంగా మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. ఆపద కాలంలో మిత్ర దేశం శ్రీలంకు సాయం చేయడానికి ముందు ఉంటామని ఎక్స్ వేదికగా ప్రకటించింది.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పత్రిక సమావేశం నిర్వహించిన జడ్పీ సీఈఓ నరేందర్

**-3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు.**

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 27 ( తెలంగాణ పత్రిక )**

పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామని జడ్పీ సీఈఓ నరేందర్ తెలిపారు. గురువారం జడ్పీ సీఈఓ నరేందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ నరేందర్ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా పరిధిలో 263 గ్రామ పంచాయతీ సర్పంచ్, 263 ఉప సర్పంచ్, 2432 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు , రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు, 684 వార్డులకు , మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు, 852 వార్డులకు ఎన్నికలజరుగుతాయన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్ ముగిసిన తర్వాత అదే రోజు వార్డు మెంబర్ల ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతుందని తెలిపారు.మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న , రెండో విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడో విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు ,తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని, తర్వాత జాబితా పై అప్పీల్స్ స్వీకరించి వాటిని పరిష్కరిస్తామన్నారు.నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండో విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడో విడత పంచాయతీలో డిసెంబర్ 9 మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు.5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పోటీ చేసే అభ్యర్థులు 2 లక్షల 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ 50వేల రూపాయలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు లక్ష 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ 30 వేల రూపాయలు గరిష్టంగా ప్రచార నిమిత్తం ఖర్చు చేసే వీలు ఉందని ఆయన తెలిపారు.జనరల్ కేటగిరి సర్పంచ్ అభ్యర్థి రెండు వేల రూపాయలు వార్డు మెంబర్ అభ్యర్థి 500 రూపాయలు, బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వ్ స్థానాలలో సర్పంచ్ అభ్యర్థి వెయ్యి రూపాయలు, వార్డ్ మెంబర్ అభ్యర్థి 250 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 3 ఎస్టి (మహిళలు1 ,జనరల్ 2) ,54 ఎస్సీ (మహిళలు 24 ,జనరల్ 30) , 69 బీసి (మహిళలు30 , జనరల్ 39 ,134 ఓపెన్ క్యాటగిరి (మహిళలు65 , జనరల్ 69 రిజర్వేషన్ కేటాయించడం జరిగిందన్నారు. పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 4లక్షల 4 వేల 181 మంది ప్రజలు తమ ఓటు హక్కు



వినియోగించుకుంటారని, 274 పోలింగ్ లొకేషన్ లలో 2432 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 85 రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు కలిపి 3804 సిబ్బందిని నియమించామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1099 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, పాత్రికేయులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని జడ్పీ సీఈఓ కోరారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామభద్ర స్వామి సాక్షిగా చెక్ డ్యాం పై బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు..ప్రణవ్..

**- కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు మానుకోవాలి.**
**- ఇసుక దందా,క్వారీలు మొదలు పెట్టింది ఎవరు?అధికారంలో ఉన్నప్పుడు మానేరును బీఆర్ఎస్ నాయకులు చెర పట్టారు.**
**- హరీష్ రావు ను రాజకీయం నుండి రాజీనామాకు తీసుకొచ్చాడు కౌశిక్ రెడ్డి.**
**- ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటాం.**
**- కాంక్రీట్ కు,గుండు రాయికి తేడా తెలవని వ్యక్తి కౌశిక్ రెడ్డి.**
**- అబద్ధాల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీకి ఆస్కార్ అవార్డ్ ఇవ్వొచ్చు.**
**- జమ్మికుంట విలేకరుల సమావేశంలో ప్రణవ్..**

**హుజురాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)**

తనుగుల పరిధిలోని శంభునిపల్లి-గుంపుల చెక్ డ్యాంపై విచారణ కొనసాగుతుందనీ మరో నాలుగైదు రోజుల్లో ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ పూర్తిస్థాయి నివేదికరాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో చెప్పినట్టు ప్రజాధనాన్ని ఎవరు దుర్వినియోగం చేసిన ఊరుకోమని హెచ్చరించారు.ఈ రాష్ట్రంలో ఇసుక మాఫియాకు ప్రధాన కారణం బిఆర్ఎస్ పార్టీ నాయకులని, వాస్తవాలు తెలుసుకోకుండా హరీష్ రావు మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని, ఒకవేళ చెక్ డ్యాం పేల్చితే దాని ఆనవాళ్లు చుట్టుపక్కల పరిసరాల్లో ఉంటాయి కదా చిన్న పటాకా పేలిస్తేనే చల్లాచదరవుతాయనీ అలాంటిది ఇంత పెద్ద చెక్ డ్యాం పేల్చారని ఆరోపణ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు వాటి ఆనవాళ్లు చూపించడం లేదని అన్నారు.కరీంనగర్ వేదికగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విసిరిన సవాల్ కు కౌశిక్ రెడ్డి స్పందించడం హాస్యాస్పదమని కాంక్రీట్ కి,గుండు రాయికి తేడా తెలవని కౌశిక్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటనీ,చెక్ డ్యాం పేల్చారు అంటున్న బీఆర్ఎస్ నాయకులు కాంక్రీట్ లో జిలేటిన్ స్టిక్స్ పెడతారా లేదా కుంగిన ప్రదేశం నుండి దూరంగా ఉన్న బండరాలలో పెడతారా అని ప్రశ్నించారు?గతంలో మేము పరిశీలించినప్పుడు అక్కడ ఇలాంటి ఆనవాళ్లు ఏం కనబడలేదని,యధాస్థితిలో ఇల్లు నిర్మించేటప్పుడు కానీ చెక్ డ్యాం కట్టేటప్పుడు కానీ కింద రాళ్లు వేసి కడతారో అలాగే సమాంతరంగా రాళ్లు ఉన్నాయని,కౌశిక్ రెడ్డి మెదడు సరిగా పనిచేయదని అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని అన్నారు.నాసిరకమైన నిర్మాణం,కమీషన్ల కక్కుర్తి కోసం నిర్మాణాలు చేపట్టడం ద్వారానే ఇలాంటి నష్టం జరిగిందని,ఇసుకపై నిర్మాణం చేపట్టడం వలన ఇంతటి అనార్థం జరిగిందని,గతంలో 2022 లో కూడా ఈ చెక్ డ్యాం కుంగిందని ఇక్కడి రైతులే చెప్తున్నారని దీంతోపాటు విలాసాగర్, తనుగుల, మల్లారెడ్డిపల్లి,ి ఎద్దపల్లి జిల్లాలోని నాలుగు చెక్ డ్యాంములు ఆనాడు కూలిపోయాయని అన్నారు.

**నీటి పారుదల శాఖలో ఐదేళ్ల అనుభవం ఇదేనా హరీష్ రావు?ప్రణవ్..**



ఐదేళ్లపాటు నీటిపారుదల శాఖ మంత్రిగా చేసిన హరీష్ రావు కౌశిక్ రెడ్డి మాయలో పడ్డారని అందుకే హరీష్ రావు ను రాజకీయం నుండి రాజీనామా వరకు కౌశిక్ రెడ్డి తీసుకొచ్చారని ప్రణవ్ అన్నారు.హరీష్ రావుతో పాటు అక్కడ ఉన్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ కి కూడా ఈ విషయంపై అవగాహన ఉందని అందుకే అక్కడ ఏం మాట్లాడలేదని అన్నారు.గుంపుల రామభద్ర స్వామి సాక్షిగా బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు.మరోవైపు కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు చేస్తాడని,అబద్ధాలు చెప్పడంలో బీఆర్ఎస్ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు రమేష్, పరశు రామ్, మహిళా అధ్యక్షురాళ్ళు రేణుక, స్వప్న, సీనియర్ నాయకులు గుడెపు సారంగపాణి, ఆరుకాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, సదానందం, శివ, సలీం, శ్రీను, రామస్వామి మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతి యుతంగా సాగేందుకు మండల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**-జిల్లా పాలనధికారి వెంకటేష్ ధోత్రే**

**వాంకిడి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):-**



వాంకిడి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో ఏర్పాటుచేసిన నామినేషన్ఫ్ కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి వెంకటేష్ ధోత్రే గురువారం ఉదయం 11 గంటలకు పరిశీలించారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించాలని ఆయన సూచించారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే కేంద్రంలో అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడకుండా,వాహనాలు నిలపకుండా 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మండల ,గ్రామ పంచాయతీ అధికారులకు పాలనాధికారి వెంకటేష్ ధోత్రే సూచించారు. ఎంపీడీఓ జ్యోత్స్న పాటిల్, ఎంపీఓ జావీద్ , మండల రెవిన్యూ గిర్దవార్ (ఆర్ ఐ) శైలజ,సిఐ సత్యనారాయణ, ఎస్సై దుర్గం మహేందర్ ,రిటర్న్ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు .

# కంది మండలం కలివేముల సర్పంచ్ పదవికి మొదటినామినేషన్

**సంగారెడ్డి నవంబర్ 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......**



సంగారెడ్డి జిల్లా కంది మండలం కలివేముల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మధుసూదన్ రెడ్డి దంపతులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధికి పారదర్శకంగా పరిపాలన లక్ష్యంగా పనిచేస్తామని అభ్యర్థులు తెలిపారు. ప్రజల మద్దతుతో విజయం సాధించి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో చేరుస్తామని వారు పేర్కొన్నారు. అందరూ చేస్తున్నారు మేము చేస్తాము అని రీతిలో కాకుండా కొత్తరకం ఆలోచనతో ఆయన ముందుకు వచ్చాడు. సర్పంచ్ అంటే ఇలా ఉండాలి అనే చేసి చూపించే సత్తా తో మధుసూదన్ రెడ్డి కలివేముల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలోకి దిగారు. మార్పు అంటే చేసి చూపించడమే మార్పు మాటలతో చెప్పడం కాదని ఆయన నిరూపిస్తానని గ్రామ ప్రజలకు వాగ్దానం చేశారు. కొంతమంది కొన్ని గ్రామాలు బాజా భజంత్రీలతో వచ్చి నామినేషన్ దాఖలు చేస్తారు అవన్నీ అట్టహాసంగా ఎందుకు పనిచేసే వాడికి ఏ భజ భజంత్రీలు అవసరం లేదని ఆయన నిరూపించారు. సింగల్ గా వచ్చి విలేజ్లో పని చూపించి విలేజ్ ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఆయన తెలిపారు.

# కాబోయే నవ వధూవరులను ఆశీర్వాదం ఎమ్మెల్యే నాయిని దంపతులు.





**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 27**

హైదరాబాద్ ప్రజాభవన్ లో నిన్న రాత్రి జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని గార్ల కుమారుడు సూర్య విక్రమాదిత్య సాక్షిల నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి దంపతులు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో పటాన్చెరులో 20వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ..

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 27 తెలంగాణ పత్రిక**



ఈనెల 28వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో 20వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అయ్యప్ప స్వామి మాలదారులు, భక్తులు, ప్రజలు, భారీ సంఖ్యలో పూజా కార్యక్రమానికి హాజరై..స్వామి వారి కృపకు పాత్రలై..తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అయ్యప్ప భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో వాహనాలు పార్కింగ్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ద

# “మాజీ ఎంపీటీసీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే..

**సదాశివనగర్, నవంబర్27(తెలంగాణ పత్రిక):**



సదాశివనగర్ మండల ఉత్నూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ రాంచందర్ రావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికత్స అనంతరం ఇంటికి వచ్చారు.విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ రాంచందర్ రావుతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని అండగా తనున్నానని మనోధైర్యం కల్పించారు.వైద్యుల సూచనలు పాటిస్తూ తాగు జాగ్రత్తలు తీసుకోని తొందరగా కోలుకోవాలని సూచించారు.మాజీ ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

# నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా పై అవగాహన సదస్సు

**కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 27**



కథలాపూర్ మండలంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి యోగిత ఆధ్వర్యంలో రైతు సోదరులకు మరియు విత్తన డీలర్లకు సిడ్ బిల్ 2025 అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ ప్రతిపాదిత చట్టం ద్వారా నాణ్యమైన విత్తనాలు మరియు నర్సరీ మొక్కల యొక్క నాణ్యతను సరైన విధంగా నియంత్రించాలనే ఉద్దేశంతో ముఖ్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు పెద్ద ఎత్తున అందించాలనే కారణాలతో మరియు నాణ్యత లోపం నకిలీ విత్తనాలను పూర్తి అరికట్టాలని విత్తనాల దిగుమతి కూడా తరలించడానికి రైతు హక్కులని పూర్తిగా పరిరక్షించాలని ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది ఈ చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించడానికి ముందుగా వివిధ లబ్ధిదారుల తోటి మరియు ప్రయోజన కార్ల తోటి చర్చలు చేపట్టి వాటి ద్వారా వచ్చే సలహాలు మరియు సూచనలను తీసుకొని ఈ బిల్లులో మార్పులు చేసిన తర్వాతే ఆమోదించడం జరుగుతుంది దీని ముఖ్య ఉద్దేశం విత్తన నమోదు తప్పనిసరి, నాణ్యత ప్రమాణాలు, విత్తన లేబుల్ ఖచ్చితత్వం, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, శిక్షలు నియంత్రణ, రైతు లభించిన లాభాలు నాణ్యతమైన విత్తనాలు హామీ నకిలీ విత్తనాలను గుర్తించే సులభతరం నష్టం జరిగినప్పుడు చట్టపరమైన రక్షణ విత్తన మార్కెట్లో పారదర్శకత పెరుగుదల మండల వ్యవసాధికారిని వీటిని వివరించడం జరిగింది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యోగిత ,వ్యవసాయ విస్తరణ అధికారులు, విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు

# సంగారెడ్డి విద్యుత్ శాఖ నూతన ఎస్ ఈ గా సుధీర్ కుమార్

సంగారెడ్డి నవంబర్ 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......



సంగారెడ్డి విద్యుత్ శాఖ లో కొత్త ఎస్సీ గా సుధీర్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి బదిలీపై సంగారెడ్డికి వచ్చారు గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీనాథ్ ఉద్యోగ విరమణ చేశారు, కావున నూతన ఎస్సీ సుధీర్ కుమార్ ను సంగారెడ్డికి బదిలీ చేశారు. ఆయనను విద్యుత్ శాఖ ఉద్యోగులందరూ ఘనంగా సన్మానం చేశారు.

## "బికేఆర్ ఫౌండేషన్ వైద్య శిబిరానికి భారీ స్పందన"





తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 27:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చ్ గాగిలాపూర్ గ్రామంలో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 7 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడం తమ అదృష్టమని తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పేద కుటుంబాలు అధికంగా నివసించే బస్తీలలో బికేఆర్ ట్రస్ట్ ద్వారా మరిన్ని వైద్య సేవలను వేగవంతం చేసే దిశగా చర్యలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్ రెడ్డి, కావాలి గణేష్, ప్రేమ్ కుమార్, షఫీ, రాము యాదవ్, గజా, లింగం గౌడ్, ఎరువా ప్రదీప్ రెడ్డి, సతీష్ రెడ్డి, వినోద్ రెడ్డి, సుధీర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పులి రాజా కోటి, జోసెఫ్ రెడ్డి, బాలరాజ్ రెడ్డి, అశోక్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కాలనీ వాసులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చల్మెడ సైలెంట్.. పట్టణ బారాస నేతలు వైలెంట్ ఎందుకు?

-కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్
-"మా నాయకుడిని విమర్శించే స్థాయి మీది కాదుబీ కేసీఆర్, కేటీఆర్‌లే మాట్లాడాలి" - కాంగ్రెస్
-రాత్రుల్లో మా నాయకుడితో మాట్లాడి.. పగలు విమర్శిస్తున్నారు": బీఆర్ఎస్ నేతల ద్వంద్వ నీతిపై కాంగ్రెస్ ధ్వజం



వేములవాడ,నవంబర్,27, తెలంగాణ పత్రిక.

ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పూర్తిగా సైలెంట్ అయిపోయారని, కానీ పట్టణ బారాస పార్టీ నేతలు మాత్రం ఎందుకు వైలెంట్ అవుతున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది చోటామోటా (బీఆర్ఎస్) పార్టీ నేతలు ఆది శ్రీనివాస్‌ను విమర్శిస్తున్నారని, అయితే వారిది తమ నాయకుడిని విమర్శించే స్థాయి కాదని దుయ్యబట్టారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడాల్సిన ప్రధాన వ్యక్తిని శాశ్వతంగా జర్మనీ పంపించారని, వందలాది కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ముఖ్య నేతలైన కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, చల్మెడ లక్ష్మీనరసింహారావు సైతం సైలెంట్ అయ్యారని వివరించారు.డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలపై ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తే, త్వరలోనే 144 మంది లబ్ధిదారులతో వారి ఇళ్లను ముట్టడిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. అంతేకాక, కొంతమంది పక్క పార్టీ నేతలు రాత్రుల్లో తమ నాయకుడితో మాట్లాడి తమ పనులు చేయించుకుంటూ, మళ్లీ పగలు అభివృద్ధి పనులను విమర్శిస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి నాయకులను ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారని, మరికొద్ది రోజుల్లోనే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు హెచ్చరించారు. రాబోయే మున్సిపల్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని, త్వరలోనే ఆ పార్టీ రాష్ట్రంలో కనుమరుగు కావడం ఖాయమని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, ఖమ్మం గణేష్, వస్త్రాది కృష్ణ, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, బింగి మహేష్, ఇప్పపుల అజయ్, ఫిర్ మహమ్మద్,అన్నారపు శ్రీనివాస్, నాగుల రాము, దూలం భూమేష్, కట్కూరి శ్రీనివాస్ తదితర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వతంత్ర ఉద్యమంలో జాతిని జాగృతం చేసిన గీతం వందేమాతరం

- దేశభక్తి భావాలకు, జాతి స్ఫూర్తికి పునాది వందేమాతరం
- వందేమాతరం గేయం నేటి యువతకు స్ఫూర్తి కావాలి

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 27 ( తెలంగాణ పత్రిక )





జాతీయ గీతం "వందేమాతరం" పాడి ఈ ఏడాదికి 150 సంవత్సరాలు పూర్తిఅయ్యిన, సందర్భాన్ని వేడుక చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో "వందేమాతరం" గొప్పతనాన్ని తెలియజేసేలా దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈరోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తాలో స్కూల్ మరియు కళాశాల150 విద్యార్థులతో గీతాన్ని పాడించడం జరిగింది. ప్రోగ్రాం అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅదితిగా బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి పాల్గొనడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ "వందేమాతరం" గీతాన్ని 1875లో శ్రీ బంకించంద్ర ఛటర్జీ రచించారు. వందేమాతరం అంటే "మాతృభూమికి వందనాలు". సంస్కృతి, ఆధ్యాత్మికత, దేశభక్తి అనే మూడు విలువలను ఒకే రాగంలో మేళవించిన చరిత్రాత్మక గేయం. 1896లో కోల్ కతాలో రవీంద్రనాథ్ ఠాగూర్ తొలిసారి "వందేమాతరం" పఠించారు. 1905లో బెంగాల్ విభజన సమయానికి ఈ గీతాన్ని శాస్త్రీయ సంగీతం దేశ్ మల్హార్ కోసం స్వరపరిచారు. క్రమంగా పరేడ్ సాంగ్ గా ప్రాచుర్యం పొందింది. "వందే మాతరం" భారత స్వాతంత్ర్య పోరాటానికి హృదయస్పందనగా, ప్రజలను ఐక్యంగా నిలబెట్టిన శక్తివంతమైన జాతీయ నినాదంగా నిలిచింది. దేశభక్తి, కర్తవ్యబోధ, మాతృభూమి పట్ల ప్రేమకు సాక్ష్యం ఈ గీతం సందేశం.ఎక్కడైనా ఇప్పటికీ స్కూల్స్, సభలు, ఉద్యమాలు, సినిమాలు, సాహిత్యం "వందే మాతరం" నినాదం వినిపిస్తే దేశభక్తి ఉత్సాహం ఉవ్వెత్తున ఉప్పొంగుతుంది. ఇది భారతీయుల హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయిన ఆత్మగౌరవ నినాదం."వందేమాతరం" జాతి ఆత్మను మేల్కొలిపిన నినాదం. అవమానం నుంచి పుట్టిన ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీక. మాతృభూమిని దేవతగా పూజించే భారతసంస్కృతికి ప్రతిరూపం. "భూమాత దేవభూమి- జననీ జన్మభూమి" అనే భారతీయ ఆలోచనకు ఈ గీతం మూలం.బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో 'వందేమాతరం' నినాదం గర్జించింది. విద్యార్థులు, యువకులు, మహిళలు, రైతులు అందరూ వీధుల్లో "వందే మాతరం" అని నినదించి ఆందోళనలు చేశారు.జాతీయవాదం, జాతి సమైక్యత, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఈ నినాదం ప్రజలను విశేషంగా ఉత్తేజితులను చేసింది.స్వదేశీ ఉద్యమంలో 'వందేమాతరం' ప్రముఖ నినాదంగా మారింది. బాలగంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి యోధులకు ఈ నినాదం స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఇది స్వాతంత్ర్య సమరయోధుల యుద్ధ నినాదమైపోయింది. అనేక సమరయోధులు అరెస్టు అయ్యేటప్పుడు "వందే మాతరం" అంటూ నినదించేవారు. అరోబిందో ఘోష్, కుదిరామ్ బోస్, మాతంగి హజ్రా వంటి విప్లవ వీరుల చివరి నినాదం కూడా "వందేమాతరం". బ్రిటిషర్లు మతభేదాలు రేపి ఈ గీతాన్ని విభజన సాధనంగా వాడాలని చూశారు. కానీ, "వందేమాతరం" యావత్ జాతిని ఐక్యం చేసే గీతం. భారతీయత భావాన్ని పురికొల్పే గేయం.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలలో జాతీయ భావాన్ని మేల్కొల్పింది. ప్రజలను పోరాటాల దిశగా పురికొల్పేదిగా, జాతీయవాదాన్ని రగిలించేదిగా ఉండడంతో ఈ నినాదాన్ని బ్రిటిష్ అధికారులు దీనిని నిషేధించారు. దేశభక్తిని రగిలించిన ఈ నినాదాన్ని బ్రిటిష్ వాళ్లే కాదు.కాంగ్రెస్ కూడా పక్కకు పెట్టే ప్రయత్నం చేసింది.యావత్ జాతిని ఉత్తేజితులను చేసే ఈ నినాదాన్ని, ఈ గీతాన్ని అప్పట్లోనే కాంగ్రెస్ మతపరమైన కారణాలు చూపి, అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ముస్లిం లీగ్ నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి 1937లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధికారిక జాతీయ గీతంలో మార్పులు తీసుకురావాలని నిర్ణయించింది.స్వతంత్ర్య పోరాటం సమయంలోనే కాంగ్రెస్ సంతుష్టీకరణ రాజకీయాలకు తెరతీసిందని అర్థమవుతోంది. అనేక సందర్భాల్లోనూ కాంగ్రెస్, ఆ పార్టీ నాయకులు వివిధ వేదికలపై వందేమాతరం పట్ల తమ అసహనాన్ని ప్రదర్శించారు.1947 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం "సెక్యులరిజం" పేరుతో భారతీయ సాంస్కృతిక మూలాలను పక్కన పెట్టింది. వందేమాతరం లాంటి గీతాలు దేశభక్తి చిహ్నాలు ు ఇవన్నీ "మతపరమైనవి" అని చూపించి జాతీయ చైతన్యాన్ని సాంస్కృతిక మూలాల నుండి వేరుచేశారు.స్వాతంత్యం అంటే కేవలం విదేశీ పాలన నుండి విముక్తి కాదు.. భారత ఆత్మ, సంస్కృతి, విలువల పునరుజ్జీవనం కావాలి.కాంగ్రెస్ పాలనలో రాజకీయ కోణంలో వందేమాతరం ప్రాధాన్యత తగ్గిస్తూ.. మతపరమైన కోణంలో తప్పుగా అర్థం చేసుకునేలా ప్రజల్లో నూరిపోసే ప్రయత్నం చేసింది. 2017లో జి హెచ్ యం సీ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులు వందేమాతరం పాడటం తప్పనిసరి చేస్తూ సర్క్యులర్ జారీ చేసింది. అయితే మజ్లిస్ నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. "వందేమాతరం అనేది మతపరమైన అర్థాలు కలిగిన గీతం. ఎవరినీ దాన్ని పాడమని బలవంతం చేయకూడదు." అని అభ్యంతరం పెట్టారు. దీంతో పాఠశాలల్లో వందేమాతరం పాడటం తప్పనిసరి కాదని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్పష్టం చేసింది. 2019లో మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయంలో వందేమాతరం పాడటంపై ఆంక్షలు విధించింది. 1950లో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ "వందేమాతరం"కు జాతీయ గీతం హోదా ఇచ్చారు. 1947 ఆగస్టు 15 ఉదయం స్వాతంత్యం అనంతరం ఆకాశవాణిలో మొదటగా వినిపించిన గీతం "వందేమాతరం", 1950లో రాజ్యాంగ పరిషత్తు దీన్ని "జనగణమన"తో సమాన హోదా ఇచ్చింది. ఇది రాజకీయ మార్పు మాత్రమే కాదు. సాంస్కృతిక పునరుజ్జీవనానికి సంకేతం. "వందేమాతరం" భారతీయులలో స్వాభిమాన విప్లవానికి బీజం వేసింది. మోదీ ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్ భావనకు మూలస్ఫూర్తి. భారత్ మాతా కీ జై నినాదం కూడా వందేమాతనం నుంచి పుట్టినదే. వందేమాతరం, సత్యమేవ జయతే, జననీ జన్మభూమిశ్చ.. ఇవన్నీ కాంగ్రెస్ మర్చిపోయిన "సాంస్కృతిక స్వాతంత్యం"కు గుర్తులు.వందేమాతరం గీతాన్ని భారతీయ ఆత్మగౌరవం, జాతి ఐక్యత, సంస్కృతి సంరక్షణ చిహ్నంగా 150 ఏళ్ల సందర్భంగా మనం వందేమాతరం గుర్తుంచుకోవాల్సింది. స్వాతంత్యం కేవలం రాజకీయ విముక్తి కాదు. సంస్కృతిక ఆత్మవిముక్తి అన్నారు . ఈ కార్యక్రమంలోశిలారం పర్వతాలు, సోమారపు లావణ్య, కోమల్ల మహేష్ తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు,నల్ల మనోహర్ రెడ్డి,కాసిపేట శివాజీ,మహేందర్ యాదవ్, పింజర్ల రాకేష్, వేల్పుల రమేష్, కారంగుల శ్రీనివాస్ చిలువేరు సంపత్,వొల్లె తిరుపతి, ఈర్ల శంకర్, మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పుకిరణ్, గుడ్ల సతీష్, సురేందర్, ముంజ రాజేందర్, గాదాసి సతీష్ ,యూ. సాయికుమార్, బండి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల మొదటి రోజు




తెలంగాణపత్రిక.బోధన్. మండలం.నవంబర్.27.

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెంటఖుర్దు గ్రామంలో సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్లు మొదలు అయ్యాయి. తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు 2025లో మూడు విడతల్లో డిసెంబరు 10 నుంచి 20 వరకు జరగనున్నాయి. ఈ ఎన్నికలు గ్రామ పంచాయతీలకు జరుగుతాయి. రాష్ట్రంలోని 12,700కి పైగా గ్రామ పంచాయతీలకు, ఇళ్లు వార్డు సభ్యులకూ అలాగే సర్పంచులకు ఎన్నికలు ఈ షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయి. రిజర్వేషన్ల విషయంలో కూడా అన్ని వివరాలు తగిన సమయం లో కమిషన్ ప్రకటించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ద్వారా ఈ ఎంపికలు బ్యాలెట్ పేపర్ ద్వారా జరుగుతాయని వెల్లడించారు.. ఇట్టి సర్పంచ్ ఎలక్షన్లకి ప్రభుత్వ అధికారులు సిద్ధంగా ఉన్నారు

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఒక్కరోజు యోగ శిక్షణ

వేములవాడ, నవంబర్, 27, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలోని ఆయుష్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు గురువారం రోజున ఒక్కరోజు యోగా శిక్షణ కార్యక్రమాన్ని యోగ గురువు ఎలిగేటి కృష్ణ విద్యార్థులకు నేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల శారీరక పెరుగుదలతో పాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంపొందించుటకు యోగ వ్యాయామం అనేది ఎంతో దోహదపడుతుందని విద్యార్థులకు అనులోమా,బసిరిక,ప్రాణాయామాలు, జీర్ణ వ్యవస్థ మెరుగు పడుటకు వజ్రాసనం వంటివి నేర్పించడం జరిగిందని ప్రతి మానవుడు ఆరోగ్యం గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటూ యోగా వ్యాయామం చేస్తే రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఇన్ తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూప తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ వసూల్ రాజాలపై చర్యలు లేనట్టేనా!

**-రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం ఇబ్బంది పడుతున్న ప్రజలు**
**-ఉన్నతాధికారులకు విషయం తెలిసిన పట్టించుకోని వైనం..**

తల్లాడ, (తెలంగాణ పత్రిక)నవంబర్27

తల్లాడ తహసిల్దార్ కార్యాలయంలో అవినీతిపరులు పెరుగుతున్న అక్కడ ఉన్న అధికారి మాత్రం స్పందించకపోవడం వల్ల కొంతమంది సిబ్బంది హిస్టారీతిగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి రైతులు తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటే భయపడుతున్నారని విమర్శలు వస్తున్నాయి పనుల కోసం వెళితే కావాలని ఆలస్యం చేయడం తిరిగి పని కాక విసుకు చెందడం తర్వాత రాజకీయ మధ్యవర్తి వస్తే పనులు జరుగుతున్నాయని మండల ప్రజలు మాట్లాడటం గమనార్హం లేదంటే ఏదో ఒక లిటిగేషన్ పెట్టి పెండింగ్ ఉంచడం జరుగుతుందట గత కొద్ది రోజుల క్రితం ఓ రైతు







రిజిస్ట్రేషన్ కొరకు రాగా వారి నుంచి డబ్బు అడగడం గమనార్హం డబ్బు అడిగింది ఓ చిన్న అధికారి అయిన ఆయన కు పెద్ద సారు అండదండలు ఉన్నాయని మాట్లాడడం గమనర్హం రైతు నుంచి డబ్బు డిమాండ్ చేయగా డబ్బు ఇవ్వనని రైతు మాట్లాడగా నాకు సగం సార్ కి సగం అని మాట్లాడడం జరిగింది దీనిపై అధికారి మాత్రం స్పందించలేదు గత రెండు రోజుల క్రిందట ఓ పత్రికలో ప్రచురించగా అది ఉన్నతాధికారి వరకు తెలుసు ఆయన ఆ విషయంపై స్పందించకపోవడంపై నేటిజన్లో కామెంట్ చేస్తున్నారు బాధిత రైతు మీడియాను ఆశ్రయించగా విషయం వెలుగులోకి వచ్చింది దీనిపై మీడియా ఆర్డిఓ కు సమాచారం అందించగా ఫలితం మాత్రం శూన్యం ఉన్నతాధికారి ఎటువంటి స్పందన లేకపోవడంపై అక్కడ సిబ్బంది ఇంతవరకు ఈ విషయంపై ఎటువంటి వివరణ ఇవ్వకపోవడం గమనార్హం.

# 46 జీవోతో బీసీలను ముంచాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి**

ముస్తాబాద్ నవంబర్ 27(తెలంగాణ పత్రిక)

సర్పంచ్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు తగ్గించి కాంగ్రెస్ పార్టీ బీసీలకు నమ్మకద్రోహం చేసిందని,గత బీఆర్ఎస్ పార్టీ 2019 ఎన్నికలలో కంటే ఈ ఎన్నికలలో కాంగ్రెస్ బీసీలను రాజకీయంగా ఊచకోతకోయాలని చూస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి అన్నారు.ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయకుండా ఎలక్షన్లకు పోవడాన్ని బీసీలను మోసం చేయడమేనని అన్నారు.బీసీలకు న్యాయం చేస్తున్నామని పాలాభిషేకాలు చేపించుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయానికి బీసీలను నిండా ముంచాలని చూస్తున్నారని,కాంగ్రెస్ ఇదే విధంగా మోసపూరితంగా పోతే బీసీలు రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తూ,పెద్దఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు.జనాభా ప్రకారం విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లను కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని,మొన్న బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ "బంద్" కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చినట్లే రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు.రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాని,దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు.స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో మహారాష్ట్ర,ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, బీహార్ రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయని కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు.ఉద్యమాలు చేయలేదు.కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు.ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ఱ%6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది.కావున అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల,కేసులు గెలిచే అవకాశం ఉంది.ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు.అలాగే సుప్రీంకోర్టు అగ్రకులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది.పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది.ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది.చట్ట ప్రకారము, న్యాయపరాకాము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున చివరకు సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు



తీశారు.అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. రిజర్వేషన్ల కేసులో 80 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు.ఇది చాలా అన్యాయం అన్నారు.ఈ కేసు రాజ్యాంగపరంగా బలంగా యుంది.రాజ్యాంగంలోని 243-%ఱ%-6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉంది.దీని ప్రకారం జీవో జారీ చేశారు. చట్ట ప్రకారమే జీవో విడుదల చేశారు.ప్రజల చేత ఎన్నుకోబడి శాసనసభలో బీసీ బిల్లు పాసయింది.న్యాయపరంగా కూడా జీవోకు బలం ఉంది.మండల్ కమిషన్ కేసు సందర్భంగా 9 మంది జడ్జీల ధర్మాసనం తీర్పు ప్రకారం జనాభా లెక్కలు ఉంటే దానిని అనుగుణంగా రిజర్వేషన్లు పెంచవచ్చు అని తీర్పు చెప్పింది.ప్రత్యేకంగా డెడికేటెడ్ బీసీ కమిషన్ వేసి జనాభా లెక్కలు తీసి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు కృష్ణమూర్తి కేసులో తీర్పు చెప్పిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈర్ల విజయేందర్,కోడె శ్రీనివాస్,మాచర్ల బాలయ్య,చీకోటి మహేష్,ఈర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల సాగుతో దీర్ఘకాలిక ఆదాయం వస్తుందని

**-ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని**
**-వెల్దుర్తి మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి మజీద్ అలీ**

వెల్దుర్తి నవంబర్ 27(తెలంగాణ పత్రిక)

ఆయిల్ ఫామ్ తోటల సాగుతో దీర్ఘకాలిక ఆదాయం వస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెల్దుర్తి మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి మజీద్ సూచించారు. మండల కేంద్రంలోని గంధం పోచమ్మ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో గురువారం ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఆయిల్ ఫామ్ తోటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, మొక్కలు, డ్రిప్ పరికరాలు సబ్సిడీపై అందిస్తున్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక్కసారి మొక్కలు నాటితే 30 ఏళ్ల వరకు ఆదాయం వస్తుందని, చీడపీడల బెడద, కోతులు, అడవి పందుల బెడద ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీవ్ ఫామ్ కంపెనీ ఆఫీసర్ నిశాంత్ గ్రామ రైతులు వెన్నవరం మోహన్ రెడ్డి, చిత్తరంజన్ దాస్ పాల్గొన్నారు.



# విత్తన వ్యాపార ఉత్పత్తి దారుల యజమానుల
# ముసాయిదా అభిప్రాయాల సేకరణ

ఏటూరునాగారం(ములుగు) నవంబర్27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

రైతులు, విత్తన వ్యాపారులు, ఉత్పత్తిదారులు, నర్సరీల యజమానులు, ఇతర వాటదారుల నుండి కొత్త విత్తన బిల్లు-2025 ముసాయిదాపై అభిప్రాయాలను సేకరించడం జరిగినదని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ కొత్త విత్తన బిల్లు-2025 ముసాయిదాపై జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశం, విస్తృత సేకరణ ములుగు జిల్లా లో రైతులు, విత్తన డీలర్లు, విత్తన ఉత్పత్తిదారులు, అన్ని సంబంధిత వర్గాలతో సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో





కొత్త విత్తన బిల్లు-2025 లోని సెక్షన్లు మరియు క్లాసులు, విత్తన చట్టం 1966 లోని లోపాలు మరియు కొత్త విత్తన చట్టం 2025 లోని లక్ష్యాలు ప్రతి అంశంపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా హాజరైన రైతులు, విత్తన వ్యాపారులు, విత్తన ఉత్పత్తిదారులు, నర్సరీల యజమానులు, ఇతర వాటదారులు బిల్లులోని ప్రతి క్లాజ్పై తమ సూచనలు అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఏటూరునాగారం అవినాష్ వర్మ, జిల్లాలోని అన్ని మండలాల మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:
# జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 27, తెలంగాణ పత్రిక



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఇందిరమ్మ నూతన గృహప్రవేశం

కొనిజర్ల నవంబర్ 27 ( తెలంగాణ పత్రిక)

ద



కొణిజర్ల మండలం : పెద్ద మునగాల లో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు పిట్టల శ్రీను, రేణుక దంపతులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరకపల్లి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనందంలో భాగస్వామ్యం అయ్యారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం గౌరవప్రదమైన నివాసం కలిగి సంతోషంగా జీవించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వమన్న సంకల్పం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోల శ్రీను, పిట్టల హుస్సేన్,పిట్టల వెంకటేశ్వర్లు, దేగల కిరణ్, తెల్లూరి ప్రకాష్, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు ఒకటి . . . నిర్మాణాలు మరొకటి

**-బొల్లారంలో అడ్డంలేని అక్రమ నిర్మాణాలు**
**-చూసీ చూడనట్లే ఉన్న మున్సిపల్ అధికారులు**
**-తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు టి. రవీందర్ రెడ్డి డిమాండ్**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 27 తెలంగాణ పత్రిక



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకు విస్తరించి మున్సిపల్ నియంత్రణను సవాలు చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నాయకుడు టి. రవీందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నా మున్సిపల్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. శక్తి ఎన్క్లేవ్ కాలనీలో ఒక నిర్మాణదారుడు పొందిన G+2 అనుమతులను ఉల్లంఘించి G+3 నిర్మాణం మాత్రమే కాదు, పైభాగంలో పెంట్హౌస్ వరకు నిర్మించినా అధికారులు స్పందించలేదని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణంపై పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో ఇలాంటి అక్రమ నిర్మాణాలు పదుల సంఖ్యలో కొనసాగుతున్నాయి అని ఆయన ఆరోపించారు. వీటి కారణంగా మున్సిపల్ ఆదాయం దెబ్బతినడంతో పాటు, పట్టణ శాస్త్రానికి విఘాతం కలుగుతోందని చెప్పారు. తక్షణమే మున్సిపల్ అధికారులు మేల్కొని, శక్తి ఎన్క్లేవ్ నిర్మాణంతో పాటు మిగతా అక్రమ నిర్మాణాలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని టి. రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ములుగు జిల్లా ఎస్పీని కలిసిన టీఎన్జీవోస్ యూనియన్.

ఏటూరునాగారం(ములుగు)నవంబర్ 27తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా అందుబాటులో ఉండి త్వరగా పరిష్కరించాలని, మహిళా ఉద్యోగులకు రక్షణగా నిలబడాలని కోరడం జరిగింది. ఎస్పీ స్పందిస్తూ ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య లాల్ నాయక్, ఉపాధ్యక్షులు టి ప్రదీప్, పిన్నా మహేందర్, జాయింట్ సెక్రటరీ పి. శ్రీవాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. చంద్ర శేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ ఎం. పరం సింగ్ మొదలగువారు పాల్గొన్నారు.

# కవ్వాల్‌లో 'ఆత్మగౌరవ యుద్ధం': ఓటుతో తిరుగుబాటు!

**-'ఆ' అవమానం మర్చిపోకండి! ప్రభుత్వ భూములు అమ్ముకున్న వారిని ఈసారి ఓటుతో చిత్తు చేయాలి!**
**-గత అవమానంపై నేటి ప్రతిజ్ఞ - 'తరిమికొట్టేదాకా ఓపిక లేదు' అంటున్న ప్రజలు, ప్రవాస యువతకు హృదయపూర్వక విజ్ఞప్తి!**

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 27:

మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలం కవ్వాల్ గ్రామ పంచాయితీ.. ఇది కేవలం సాధారణ ఎన్నికల సమరం కాదు. ఇది ఆత్మగౌరవానికి, అహంకారానికి మధ్య జరుగుతున్న చారిత్రక యుద్ధం. గత పాలనలో చోటుచేసుకున్న అవమానాలు, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం నేపథ్యంలో, ఈసారి ఓటర్లు తమ నాయకులను ఎన్నుకోవడానికి కాకుండా, అణచివేత ధోరణి ఉన్న నాయకత్వాన్ని వేరుతో సహా పెకిలించి పారేయడానికి సిద్ధమవుతున్నారు.

**సర్పంచ్ సీటు కాదు, మా ఆత్మగౌరవంపై చెప్పు చూపారు**

గత ఎన్నికల్లో ఓటమి పాలైన ఒక అభ్యర్థి, తన ఓటమిని సహించలేక, గ్రామస్తులందరిపై చెప్పు చూపి, అత్యంత అసభ్యకరమైన భాష ఉపయోగించిన సంఘటన కవ్వాల్ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. "అధికారం పోయినంత మాత్రాన, తమకి ఓటు వేయలేదన్న కోపంతో గ్రామ పెద్దలపైన, సాధారణ ప్రజలపైనా చెప్పు చూపి మాట్లాడటం అనేది మా ఓటు హక్కును, ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరిచినట్టే. ఆ అవమానం మంట ఇంకా మాతో ఉంది. అది వ్యక్తిగత దాడి కాదు, యావత్తు కవ్వాల్ గ్రామ ఆత్మగౌరవాన్ని మట్టిలో కలిపిన సంఘటన." – స్థానిక వృద్ధులు కన్నీటి పర్యంతమవుతూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి ఎన్నికల్లో, ప్రజలు ఆ అవమానాన్ని తమకు బలంగా మార్చుకున్నారు. అలాంటి అహంకారపూరిత నాయకత్వం గ్రామ పంచాయితీలో ఒక్క క్షణం కూడా ఉండటానికి వీల్లేదనే కసి గ్రామమంతా కనిపిస్తోంది.

**ప్రభుత్వ భూముల కథ: పాలకుల స్వార్థం**

అహంకారపూరిత వైఖరికి తోడు, గత పాలనలో కొందరు నాయకులు ప్రభుత్వ భూములు అమ్ముకున్నారనే ఆరోపణలు, డాక్యుమెంట్లు గ్రామంలో బహిరంగ చర్చకు దారితీశాయి. సామాన్య ప్రజల అవసరాల కోసం, భవిష్యత్ తరాల కోసం ఉండాల్సిన భూములను తమ స్వార్థ ప్రయోజనాల కోసం అమ్ముకున్న ఇలాంటి వారిని ఎన్నుకోవడానికి ఏ గ్రామం సిద్ధంగా ఉంటుంది? అని ఓటర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ ఆరోపణలు గ్రామ ప్రజల ఆగ్రహాన్ని పతాక స్థాయికి చేర్చాయి.

**ప్రవాస యువతకు 'తక్షణ కర్తవ్యం' పిలుపు: రండి, ఓటు వేయండి!**

కవ్వాల్ గ్రామ ప్రజలు ఈ యుద్ధంలో తమ అత్యంత శక్తివంతమైన బలం అయిన, దూర ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్న యువతరం వైపు చూస్తున్నారు. వేలాది మంది యువకులు ఉపాధి కోసం పట్టణాలకు, రాష్ట్రాలకు వలస వెళ్లినప్పటికీ, వారి కుటుంబాలు గ్రామంలోనే ఉన్నాయి.

**ప్రజల భావోద్వేగ పిలుపు ఇలా ఉంది:**



"కవ్వాల్ యువతకు ఇది ఒక మంచి అవకాశం. మీ కుటుంబాలు ఇక్కడ ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నాయో మీరంతా చూస్తున్నారు. ఆ అవమానకర పాలనను తరిమికొట్టే శక్తి, అధికారం కేవలం మీ ఓటుకు మాత్రమే ఉంది. మీరెక్కడ ఉన్నా... ఉద్యోగాల కోసం వెళ్లినా, పనుల్లో ఉన్నా.. ఈ ఒక్క రోజు కోసం సెలవు తీసుకుని, గ్రామానికి రండి. వచ్చి, మీ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేయండి. ఒకేసారి, ఏకతాటిపై నిలబడి, ఇలాంటి వారిని చిత్తుచిత్తుగా ఓడించి, మళ్లీ సర్పంచ్ ఓట్లలో పోటీ చేసేందుకు 'లైఫ్' కూడా లేదు అని గట్టిగా బుద్ధి చెప్పి పంపాలి. మీ పట్టుదలే ఈ గ్రామానికి శుభారంభం అవుతుంది." ఈ ఎన్నికలు కేవలం సర్పంచ్, వార్డు మెంబర్‌లను ఎన్నుకోవడానికి కాదు. ప్రజాస్వామ్య విలువలను, ప్రజల ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించడానికి జరుగుతున్న తిరుగుబాటు అని కవ్వాల్ గ్రామ ప్రజలు నినదిస్తున్నారు. ఈ పిలుపుతో ప్రవాస యువత గ్రామానికి చేరుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి మాధురి,

**-జూలూరుపాడు, భద్రాచలంలో రెండు వివాహ వేడుకలకు హాజరు**





(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

జూలూరుపాడు/భద్రాచలం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి బుధవారం రాత్రి జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన రెండు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తొలుత జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామంలో దుద్దుకూరి నరసింహారావు కుమార్తె వివాహ వేడుకకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం భద్రాచలంలో జరిగిన బోగాల శ్రీనివాస రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవానికి కూడా ఆమె హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రెడ్డి ఐక్య వేదిక ముఖ్య నాయకుల అరెస్ట్






కరీంనగర్ టౌన్,నవంబర్27(తెలంగాణ పత్రిక)

రెడ్డి కార్పొరేషన్ కు వెంటనే నిధులు మంజూరు చేసి పాలకవర్గాన్ని నియమించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడానికి వెళుతుండగా అక్రమంగా రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి తో పాటు రెడ్డి ఐక్య వేదిక ముఖ్య నాయకులను పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి, రాష్ట్ర నాయకులు బండ గోపాల్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దొంగల బాపురెడ్డి నాయకులు గోగురు బాపురెడ్డి, కొండి రాజిరెడ్డి, ద్యావ భాస్కర్ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామ పంచాయతీలకు నిధులు

**-బీజేపీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్**





ముస్తాబాద్ నవంబర్ 27(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ఏఎంఆర్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ,మండల అధ్యక్షుడు క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ మరియు వార్డు మెంబర్ ఎన్నికల సన్నాహక మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీటవేసేది కేంద్ర ప్రభుత్వం నిధులేనని గతంలో బీఆర్ఎస్ మరియు ప్రస్తుత కాంగ్రెస్ గ్రామ పంచాయతీ లకు చేసిందేమీ లేదని కేవలం మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి వాటిని మరిచిపోయారని అన్నారు.ఇప్పటికైనా గ్రామాల అభివృద్ధి కోరుకునే మోదీ సర్కార్ కు మద్దతుగా ఉండాలని,గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం వలనే ప్రతి ఒక్క గ్రామ పంచాయతీకి నిధులు సమకూర్తున్నాయని ఈ విషయాన్ని ఓటర్లకు తెలియజేసి గ్రామాల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్ మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి,మండల ఉపాధ్యక్షులు గుండవేని తిరుపతి,చీకోటి మహేష్,మండల కార్యదర్శులు నర్ర ప్రశాంత్ రెడ్డి,నాంపల్లి,కనకయ్య వివిధ గ్రామాల శక్తి కేంద్ర ఇన్చార్జీలు,బూత్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## హనుమకొండ లో సిగ్మా జూనియర్ కాలేజీ వద్ద ఆందోళన

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 27



హనుమకొండలో ఆందోళన నెలకొంది. బట్టుపల్లి వద్ద ఉన్న సిగ్మా జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి అదృశ్యం అయ్యాడు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. విద్యార్థి కనిపించకపోవడంతో విద్యార్థి తండ్రి కాలేజీ బిల్డింగ్ ఎక్కి సూసైడ్ చేసే ప్రయత్నం చేసినట్లు సమాచారం. కాగా, ఈ ఘటనపై మడికొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 27



మేడిపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా వేగంగా కొనుగోలు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణ పరిస్థితిని, తూకం విధానాన్ని ,తేమ శాతం నిర్వహణను, కేంద్రాల వద్ద వసతులను పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యంపై ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం తప్పనిసరిగా పరిశీలించి,నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోళ్ళు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.క్లస్టర్ అధికారులకు కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన బరువు యంత్రాల నిర్వహణ ,ధాన్యం కొనుగోళ్ళు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

## నారుమడి చలి తీవ్రత యాజమాన్యం

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 27



గురువారం రోజున మండల వ్యవసాయ అధికారి శ్రీమతి యోగితా బొమ్మెన గ్రామంలో వరి నారు మడిలో చలి తీవ్రత యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా రాత్రి ఉష్ణోగ్రతలు 12ಿ%జ% కంటే తక్కువగా ఉన్నప్పుడు నారు సరిగ్గా ఎదక పోవటం , ఎర్రబడి చనిపోవటం జరుగుతుంది. 2 గుంటల నారు మడిలో నత్రజని, పొటాష్ ఎరువులతో పాటు 2క్వింటాల మాగిన పశువుల ఎరువు గాని, కోళ్ల ఎరువు గాని వేసి కలియదున్నుకోవాలి. భాస్వరం ఎరువును రెట్టింపు మోతాదు లో వేసుకోవాలి. చలి తీవ్రతను అధిగమించడానికి నారు మడి చుట్టూ వెదురు కర్రల తో ఊతం ఇచ్చి పలుచని పాలిథిన్ కవర్లు లేదా యూరియా సంచులతో తయారు చేసిన కవరు ను సాయంత్రం వేళలో కప్పి ఉంచి మరుసటి రోజున ఉదయం తీసివేయాలి. అదేవిధంగా నారు మడికి రాత్రి పూట నీరు నిండుగా పెట్టి ఉదయం తీసివేసి వెచ్చని నీటిని నారుమడి కి ఇవ్వాలి. నారు ఆరోగ్యంగా ఎదగడానికి 1 కిలో యూరియా కి 2 గ్రాముల కార్బన్డిజం , మంకోజెబ్ మిశ్రమ మందును పిచికారీ చేసుకోవాలి. ఏఈఓ మౌనిక,రైతులు బలుసు మల్లయ్య, జుంబర్తి నర్సు, గంగారాం, పిడుగు భూమారెడ్డి ఉన్నారు.

## అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకోవాలి

**– భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక: నవంబర్( నవంబర్, 27)



కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలను, నాయకులను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టుకుని గెలిపించుకుని రావాలని పార్టీ శ్రేణులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. భూపాలపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి,చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే లిగండ్ర సత్యనారాయణ రావు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులకు పలు సూచనలు చేశారు. అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకోవాలని, వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విరిజర్వేషన్లు వచ్చిన గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కడైనా ఆర్థికంగా బలహీనంగా ఉంటే, ఆ గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు ఆ అభ్యర్థి విజయానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## మిత్ర సిమెంట్ షాప్ ప్రారంభోత్సవానికి హాజరైన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు వెన్నం సుధాకర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసినటువంటి నూతన మిత్ర సిమెంట్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైనా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క సిమెంట్ షాప్ ప్రజలకి తక్కువ ధరలో అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజల్లో మంచి ఆదరణ వచ్చి దినదినం అభివృద్ధి చెందాలని సుధాకర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ బత్తుల రవికుమార్ సిరిగద్దె ఉపేందర్ పత్తి నాగేశ్వరరావు మాజీ మండల కో ఆప్షన్ షేక్ సైఫుద్దీన్ బాలాజీ మిరియాల విక్రమ్ రెడ్డి సోమనబోయిన మహేష్, యూత్ నాయకులు కుమార్,. షేక్ సైదా ఇస్లావత్ రవి మండల ఇంచార్జ్ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పకడ్బందీ బందోబస్తు

-శాంతి భద్రతలపరంగా పరిరక్షణలో ఎలాంటి మార్పు లేదని
-ఎన్నికల సందర్భంగా అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, ప్రలోభాలు, వంటి ఘర్షలను చూసినా వెంటనే సమాచారం ఇవ్వాలని
-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు





వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,27 (తెలంగాణ పత్రిక): హవెలి ఘనపూర్ గ్రామపంచాయతీలో,ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఈ రోజు ఆకస్మికంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించలని, నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు భద్రత, పారదర్శక వాతావరణం కల్పించడం ప్రతి పోలీస్ సిబ్బందిపైన ఉన్న ముఖ్య బాధ్యత అని,ఎన్నికలలో శాంతి భద్రతపరంగా పరిరక్షణలో ఎలాంటి రాజీ లేదని, ఎన్నికల ప్రక్రియను భంగపరచే యత్నం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పేట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే ఎన్నికల సందర్భంగా అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, ప్రలోభాల వంటి ఘటనలను చూసిన వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, హవెలిఘనపూర్ ఎసై నరేష్, సిబ్బంది ఉన్నారు

# వైన్ షాపులను దేవాలయం కు దూరంగా ఏర్పాటు చేయాలి

-అబ్కారీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ కి వినతి పత్రం.
-దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు..

హుజురాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)




శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానముల సమీపంలో నూతన ఏర్పాటు చేయబోతున్న వైన్ షాపులను దూరంగా ఏర్పాటు చేయాలని కోరుతు.ఈయొక్క టెంపుల్కు దగ్గరగా ఉండటం వలన దేవస్థానంకు వచ్చే భక్తులకు ఇబ్బందులు, ఆలయ ప్రాముఖ్యత కొన్ని వందల సంవత్సరాల ఉన్నటు వంటి ప్రాశస్త్యం దెబ్బతింటున్నది. కావున దేవస్థానమునకు వంద మీటర్ల దూరంలో ఉండలాలనే నియమనిబంధనలనకు తొంగలో తొక్కి వ్యాపారమే లక్ష్యంగా వైన్ షాపులు ఏర్పాటు చేసి చట్టవ్యతిరేకంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.రాష్ట్రంలో అన్ని దేవాలయాల వద్ద ఎలాంటి నియమనిబంధనలు ఉన్నాయో ఇక్కడ కూడ అలాగే చర్యలు తీసుకోవాలి. దీనిపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అబ్కారీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ కి దేవస్థానం చైర్మన్ ఇంగిలి రామారావు వినతి పత్రం అందజేయడం జరిగింది.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సంగారెడ్డి ఎస్పీ పరతోష్ పంకాజ్

సంగారెడ్డి నవంబర్ (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట ఫసల్వాది గ్రామాల్లో నామినేషన్ ఏర్పాటు చేయించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎన్నికల నియమావళి ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మందు గాని డబ్బులు గానీ పెంచడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ఇలాంటి గొడవలకు చేయకుండా ఎవరి పని వారు చేసుకోవాలని ఆయన సూచించారు.

# స్థానిక ఎన్నికలలో కాషాయ జెండా ఎగరవేస్తాం

-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో కాషాయ జెండా ఎగరవేస్తామని తెలిపారు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారి వైఫల్యాలను స్థానిక సంస్థల ఎన్నికలలో తమ ఓటు హక్కుతో బుద్ధి చెప్పి భారతీయ జనతా పార్టీ బలపరిచినటువంటి సర్పంచ్ వార్డ్ సభ్యుల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త కంకణ బద్దులై మన అభ్యర్థుల గెలుపు కు కృషి చేయాలని పిలుపునిచ్చారు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఏకగ్రీవం చేసుకుంటే అట్టి గ్రామపంచాయతీకి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలను ఇస్తానని ప్రకటించారని తెలిపారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు ఏలేందర్ మోహన్ నర్సింలు సీనియర్ నాయకులు పత్తి స్వామి గంట అశోక్ నాగరాజుగౌడ్ దేవేందర్ గౌడ్ స్వామి రాజు నర్సింలు మురళీ గౌడ్ రవీందర్ సత్యం సంతోష్ రమేష్ శ్రీనివాస్ గౌడ్ భాస్కర్ నాయక్ బాలయ్య పూల్య నాయక్ దేవేందర్ నాయక్ శ్రీనివాస్ చారి రాజు అంజన్ రావు శంకర్ నవీన్ మహేష్ యాదవ్ రాకేష్ ప్రసాద్ అరవింద్ నవీన్ రాజేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబర్దార్, బీసీల జోలికొస్తే నీ తాట తీస్తాం

-తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెదక్ జిల్లా నాయకుడు నల చెరువు నరేందర్ గౌడ్ పిలుపు
-చెరుకు సుధాకర్ అన్న తెలంగాణ కోసం బలి పశువు అయిన మొదటి వ్యక్తి

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,27 (తెలంగాణ పత్రిక): చెరుకు సుధాకర్ అన్న తెలంగాణ ఉద్యమంలో బలి పశువు అయిన మొదటి వ్యక్తి, పీడియాక్టు అయినా మొదటి వ్యక్తి, ఇలాంటి పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించిన ఒక మహా నాయకుడు, తెలంగాణ అమరుడు శ్రీకాంత్ చారి ఆత్మార్పరంతో బీసీలు కదిలి ఆరోజు ప్రాణత్యాగం చేసి తెలంగాణ తెచ్చారు, మీ ఏ ఒక్క అగ్రవర్ణ నాయకుడైన ప్రాణాలు తీసుకున్నారా కోమటిరెడ్డి ఊసరవల్లిలా రంగులు మార్చే నీవు ఇంకోసారి చెరుకు సుధాకర్ అన్న జోలికొస్తే తన్ని తరిమి కొడతాం ఆయన కాలిగోటికి నువ్వూ సరిపోవు, బీసీల జోలికొస్తే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా బొంద పెడతాం, జనాభా దామాషా ప్రకారం గంపెడు శాతం ఉన్న మేము పిడికిలి బిగిస్తే మీ రాజకీయ భవిష్యత్తు శంకరగిరి మాన్యాలే ఇది మీ తాతల తరం కాదు, గుర్తుపెట్టుకో ఇకనైనా బీసీల జోలికి వచ్చిన, తీన్మార్ మల్లన్న జోలికొచ్చిన నువ్వు లక్ష మంది అన్నావు కదా, కోటి మందితో నీ ఇల్లు ముట్టడిస్తాం చెరుకు సుధాకర్ అన్న, సౌమ్యుడు ఇకనైనా గుణపాఠం నేర్చుకోండి మీ అగ్రవర్ణ అహంకారం ఎక్కడైనా చూపించారో మిమ్మల్ని ఊరికి పించు కుంటూ తరిమికొడతాం, ఇక రాబోయేది బహుజన రాజ్యమే.



# యావర్ రోడ్డు విస్తరణ కొరకై వినతిపత్రం

-రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 27



జగిత్యాల పట్టణ ప్రజలకు చాలా రోజుల నుంచి యావర్ రోడ్డు ప్రధాన సమస్యగా మారింది.ఈ రోడ్డు విస్తరణకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి యావర్ రోడ్డు విస్తరణ విషయమై వినతిపత్రం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. 2023లో జగిత్యాల పట్టణానికి సంబంధించి యావర్ రోడ్డు వెడల్పు జరిగితే దానికి ఏ విధమైన పరిహారం ఇవ్వచ్చు అనే విషయమై,జిహెచ్ఎంసి కావచ్చు లేదా హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ట్రాన్స్ఫర్ ఆఫ్ డెవలప్మెంట్ రైట్స్ కింద రోడ్డు వెడల్పు కార్యక్రమం జరిగితే నష్టపరిహారం ఏ విధంగా ఇవ్వాలనే విషయంలో జిహెచ్ఎంసి హైదరాబాద్ మున్సిపల్ పరిధిలో ట్రాన్స్ఫర్ ఆఫ్ డెవలప్మెంట్ రైట్స్ కింద రోడ్డు వెడల్పు జరిగితే, డైరెక్ట్ గా వెబ్సైట్లో పెడితే బిల్డర్స్ మున్సిపల్ వారు తెలియజేసిన ప్రకారం పేమెంట్ చేసి ఆ హక్కును తీసుకొని అక్కడ వారు కన్స్ట్రక్షన్ చేస్తారని అన్నారు.జీవో మన జగిత్యాల పట్టణానికి సంబంధించి తీసుకురావడం జరిగింది.ఈ విషయంలో రాతపూర్వకంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులు, సంక్షేమ పద్దులు రివ్యూ చేసే అధికారం రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులకు ఇచ్చారు అని, జగిత్యాల యావర్ రోడ్డు వెడల్పు విషయంలో సుదర్శన్ రెడ్డినీ చొరవ తీసుకోమని కోరడం జరిగింది. వెంటనే ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రితో మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా చెప్పారు. జగిత్యాల పట్టణ,నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా అని, అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఎంఎల్ఏ సంజయ్ అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ముస్తాబాద్ నవంబర్ 27(తెలంగాణ పత్రిక)



ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్ లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లా బాల్రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని,చిన్న పెద్ద తారతమ్యం లేకుండా తమ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామ వాస్తవ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు పల్లేల తరుణ్ తేజ సోదరి పల్లేల పద్మావతి – వెంకటేశ్వరరావు (లేటు) దంపతుల కుమార్తె అలేఖ్య–ధరణ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆశీర్వదించిన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

# అంతర్జాతీయ (తానా) సాహిత్య సదస్సుకు లింగన్నపేట విద్యార్థులు ఎంపిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి రిషిక (పద్యం) బి రాజశేఖర్(వచన కవిత) విభాగాలలో అంతర్జాతీయ (తానా) ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారు నిర్వహించే సాహిత్య సదస్సుకు ఎంపికైనట్లు తెలుగు ఉపాధ్యాయులు నరేందర్, రాజయ్య తెలిపారు వీరికి నవంబర్ 30న అంతర్జాలంలో వీరూ తమ కవితలను వినిపించనున్నట్టు ఉపాధ్యాయులు తెలిపారు చక్కని ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయికి వెళ్ళిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం తోపాటు ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలిపారు

## ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీ యువకులకు గాయాలు

వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం



చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారుర్ గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో సాయికుమార్ (29)అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు మరో వ్యక్తి మణికంఠ 25 కు స్వల్ప గాయాలయ్యాయి సమాచారం అందుకున్న చిన్నంబావి మండల 108 అంబులెన్ససిబ్బంది క్షతగాత్రులను సంఘటనా స్థలం నుండి కొల్లాపూర్ గవర్నమెంట్ ఆసుపత్రి కి తరలించడం జరిగింది అంబులెన్స్ సిబ్బంది మాట్లాడుతూ మండల ప్రజలుఎటువంటి అత్యవసర పరిస్థితి ఉన్న 108 కి కాల్ చేయాలని ఈఎంటి. శ్రీధర్ %జూఅశ్రీశ్రీ%. రాఘవేంద్ర తెలియజేశారు

## గాయత్రి మానసిక దివ్యాంగుల కేంద్రంలో జెర్రీ పోతుల సాయి శివ సేవా కార్యక్రమం





(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం సాకర్‌నగర్ ప్రాంతంలోని గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రంలో ఈరోజు జెర్రీ పోతుల సాయి శివ మానసిక దివ్యాంగులైన పిల్లలకు భోజనాల ఏర్పాటు చేసి సరోజన సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. సైదులు, ఇందు, సంస్థ అధ్యక్షురాలు చట్టు నందిని పాల్గొని పిల్లలతో సమాజంలో ప్రేమాభిమానాలు పంచుకున్నారు. పిల్లలతో సమయం గడుపుతూ వారి అభ్యాసం, అవసరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సేవా కార్యక్రమం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు.

## బాస్కెట్బాల్ క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైన మురహరి శ్రవణ్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక:(నవంబర్, 27)



జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి బాస్కెట్బాల్ క్రీడలో రాష్ట్రస్థాయికి మొగుళ్లపల్లి మండలం మోట్లపల్లి గ్రామానికి చెందిన మురహరి శ్రవణ్ కుమార్ ఎంపికయ్యారు. ఈనెల 28 నుండి 30 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గండ్రసత్యనారాయణ రావు (ఎమ్మెల్యే) కార్యదర్శి సంగి చరత్ సంయుక్త కార్యదర్శి పడుగుల శివ కుమార్ పాల్గొన్నారు.

## సోషల్ వర్క్ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

కామారెడ్డి ,నవంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బేసిక్ వద్దగలతెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారు. తమ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జరిగిన అవగాహన కార్యక్రమం లో ఏఎస్పీ చైతన్య రెడ్డి , షీ టీం సభ్యులు సౌజన్య, భూమయ్య లు మహిళలపై జరుగుతున్న మోసాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. షీ టీం అనేది మహిళల భద్రతను మెరుగుపరచడానికి తెలంగాణ పోలీసులు ఒక భాగం అని వారు అన్నారు. బాల్య వివాహాలను నివారించడానికి, ఈవ్ టీజింగ్ నివారించడానికి తమ బృందాలు సమూహాలుగా పనిచేస్తాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో రద్దీగా ఉండే ప్రదేశాలలో తమ సేవలు కొనసాగుతాయని తెలిపారు. అలాగే క్షేత్ర పర్యటనలో భాగంగా మరో విభాగం మానవ అక్రమ రవాణా వ్యతిరేక విభాగం , దాని విధులు గురించి పోలీస్ విభాగానికి చెందిన రాజేంద్ర కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి మరియు సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి, నవంబర్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మాచటెడ్డి మండలం సోమవార్ పేట్ గ్రామ పంచాయితి కార్యాలయంలో గురువారం నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్. గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కామారెడ్డి జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాలైన కామారెడ్డి, బిక్నూర్, బీబీ పేట్, దోమకొండ, మాచారెడ్డి, పాల్వంచ, రాజం పేట్, రామారెడ్డి, సదాశివ నగర్, తాడ్వాయి మండలం పరిధిలోని సర్పంచ్ 167, వార్డు 1520 స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ , పోలింగ్ కేంద్రాలు 1533. ఈ సందర్భంగా మాచారెడ్డి మండల కేంద్రంలోని సోమవార్ పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు, నోటీసు బోర్డుల పై నోటిఫికేషన్ పత్రాల ప్రదర్శనను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా , పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డుల పై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, పత్రాలు దాఖలు చేసే



విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ సరళ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

-జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లామాచిరెడ్డి మండలం సోమవార్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ ఆవరణలో ఎక్కడా చెత్త కనిపించకుండా శుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. తరువాత పదవ తరగతి క్లాస్‌రూమ్ కి వెళ్లి విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపిన కలెక్టర్ పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరగాలంటే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలని, టీచర్లు అందిస్తున్న మార్గదర్శకాలను పూర్తిగా వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థుల విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరచడానికి వారికి నోట్‌బుక్స్ ను స్వయంగా విద్యార్థులకు అందించి,పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. తదుపరి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్ తమకు ఇష్టమైన సబ్జెక్ట్ ఏమిటి? ఎందుకు ఇష్టం? అని అడిగి, విద్యార్థులు చెప్పిన విషయాలను ఆసక్తిగా విన్నారు. ఆ సబ్జెక్ట్ గురించి విద్యార్థుల మాటల్లో వచ్చిన వివరాలను విని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల అధ్యయన ఆసక్తిని అభినందించి ప్రతీ విద్యార్థికి నోట్‌బుక్స్ ను స్వయంగా అందజేశారు. మెనూ ప్రకారం భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు



ప్రభుత్వం చేపట్టిన చర్యలను పకడ్బందీగా నిర్వహించాలని, ఫలితాలు మెరుగుపడేల కృషి చేయాలని తెలిపారు. తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , తహసిల్దార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### యోధ సేంద్రియ ఎరువులతో నేల భూసారం పెంపు -

## రైతులకు అధిక దిగుబడులు

భీమారం తెలంగాణ పత్రిక నవంబర్ 27



ఆరాధ్య ఫెర్టిలైజర్‌లో లభ్యమైన యోధ సేంద్రియ ఎరువులు - ముందస్తు ఆర్డర్లతో డిమాండ్ పెరగనుంది,యోధ సేంద్రియ ఎరువు బస్తాలో అధికంగా సేంద్రియ కర్బనం తో పాటుగా నేలకు మేలు చేసే సూక్ష్మ జీవులు మరియు పోషకాలు కలిపి ఉండడం వల్ల నేల గుల్లబారి, భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని వినూత్న అగ్రోటెక్ సంస్థ జిల్లా సేల్స్ ఆఫీసర్ అనూక్ తెలిపారు. భీమారం మండల కేంద్రం లోని ఆరాధ్య ఫెర్టిలైజర్ షాప్ లో గత సంవత్సరం వినూత్న కంపెనీకి చెందిన యోధ సేంద్రియ ఎరువులు వాడుకున్న రైతుల పంట ఆరోగ్యంగా ఉండి, చీడపీడలు తట్టుకొని అధిక దిగుబడులు రావడం జరిగిందని , ఈ సంవత్సరం ముందుగా ఆర్డర్ చేసుకున్న రైతుల కోసం యోధ సేంద్రియ ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని ఆరాధ్య ఫెర్టిలైజర్ అడువాల రాకేష్ తెలియజేశారు. గ్రామ రైతులు మాట్లాడుతూ గత సంవత్సరం యోధ సేంద్రియ ఎరువులు వాడడం ద్వారా మంచి దిగుబడులు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వినూత్న కంపెనీ ప్రతినిధులు అనూక్,వంశీ, అడువాల రాకేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, నంబరు 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లామాచారెడ్డి మండలం, సోమవారం పేట్ గ్రామ పంచాయితీ పరిధి లోని నెమలి గుట్ట తాండాలో వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో వరి స్వీకరణ విధానం, తూకాల యంత్రాలు, నిల్వ సౌకర్యాలు, రైతులకు అందిస్తున్న సేవలు, బిల్లుల జారీ , లోడింగ్ వంటి అంశాలను సమీక్షించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతుల సమస్యలను కలెక్టర్ నేరుగా తెలుసుకొని, వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరి కొనుగోలు కేంద్రాల పనితీరుపై నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. తనిఖీలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సురేందర్, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, డీఎమ్ శ్రీకాంత్, తహసిల్దార్ సరళ, ఎంపీడీవో శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు

-బి.ఆర్.ఎస్. పాలనపై విమర్శలు
-కాంగ్రెస్ విజయాలపై ధీమా

మందమర్రి టౌన్, నవంబర్ 27 ( తెలంగాణ పత్రిక ):

కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మందమర్రిలోని బి-1 కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బి.ఆర్.ఎస్. పాలన, ఇటీవలి ఎన్నికలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అధికార అహంకారంతో అవినీతిలో కూరుకుపోయిందని, ఆ కారణంగానే ప్రజలు 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి 25 వేల మెజారిటీతో గెలవడం ఎవ్వరూ ఊహించనిదని ఆయన పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్. పాలనలో రాష్ట్రం తీవ్ర అప్పుల భారంలో కూరుకుపోయిందని విమర్శించిన మంత్రి, బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా హైప్, సర్వేల కోసం ఏకంగా "20 వేల కోట్లు ఖర్చు చేశారని" ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ప్రజలు బి.ఆర్.ఎస్‌కు ఘోర పరాజయాన్ని రుచి చూపించారని, అలాగే గ్రాడ్యుయేట్, కాంటోన్మెంట్ ఎన్నికల్లోనూ వారి పరిస్థితి దారుణంగా ఉందని విమర్శించారు. "కేటీఆర్ లీడర్‌షిప్ పూర్తిగా ఫ్లాప్" అని మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇళ్లను అందజేస్తోందని చెప్పారు. "10 ఏళ్ల బి.ఆర్.ఎస్. పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు. కానీ మా ప్రభుత్వం వస్తే వెంటనే పేదలకు న్యాయం జరుగుతోంది. దొడ్డు బియ్యాన్ని ఆపి సన్న బియ్యం అందిస్తున్నాం" అని ఆయన వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండ




విజయం ఖాయమని, మంచి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఇంకా వేగంగా జరుగుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ఇటీవల డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన రఘునాథరెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి ఘనంగా సన్మానించారు. నాయకత్వ మార్పు జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

## సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించడాన్ని నిరసిస్తూ ఈనెల 30న చలో హైదరాబాద్

**-గోడ పత్రాలు ఆవిష్కరించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 27:(తెలంగాణ పత్రిక):-

గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను నిట్ట నిలువున తగ్గించి బీసీ లను రాజకీయ సమాధి చేయాలని కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుట్రలు చేస్తున్నాయని, వారి కుట్రల ఫలితమే 60శాతం ఉన్న బీసీలకు 17శాతం రిజర్వేషన్లు దక్కయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. నేడు పట్టణంలోని ప్రభుత్వ కళాశాల ఎదురుగా ఈ నెల 30వ తేదీన హైద్రాబాద్ లో జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభ కు సంబంధించిన గోడ పత్రికలను బీసీ జేఏసీ నాయకుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 42% రిజర్వేషన్లు దేవుడెరుగు గానీ, కనీసం గతంలో 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల కంటే ఇప్పుడు జరిగే సర్పంచ్ ఎన్నికలలో నిట్ట నిలువునా తగ్గించడం చాలా అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రోస్టర్ విధానం పేరుతో బీసీలను తడి గుడ్డతో గొంతు కోసిందని, 42% అమలు చేసి ఉంటే 5300 సర్పంచ్ స్థానాలు బీసీలకు దక్కేవని, 17% బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం మూలంగా కేవలం 2176 సర్పంచ్ స్థానాలు మాత్రమే బీసీలకు కేటాయించారని, మూడు వేల కు పైగా బీసీలు సర్పంచ్ స్థానాల కు గండి కొట్టారని, బీసీలకు రావాల్సిన రిజర్వు స్థానాలను జనరల్ స్థానాలకు కేటాయించి తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల రాజ్యాన్ని గ్రామస్థాయి నుండి తీసుకురావాలని కుట్రలు చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. రాష్ట్రంలో 30 మండలాలలో ఒక్క గ్రామపంచాయతీ బీసీకి రిజర్వు కాలేదని, 80 మండలాలలో ఒకటి రెండు మాత్రమే రిజర్వ్ అయ్యాయని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 471గ్రామపంచాయతీలకు ఒక్క గ్రామ పంచాయతీ కూడా బీసీలకు రిజర్వ్ చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు జిల్లాల్లో



10శాతం లోపు బీసీ రిజర్వేషన్లు, పది జిల్లాల్లో 20 శాతం లోపు రిజర్వేషన్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఇష్టానుసారంగా ఎలాంటి శాస్త్రీయమైన ఆధారాలు లేకుండా బీసీ రిజర్వేషన్లు కేటాయించి బీసీలను పచ్చి మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఎన్నికల షెడ్యూల్ తో సంబంధం లేకుండా బీసీ జేఏసీ ఉద్యమాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు తీవ్రతరం చేస్తామని అందులో భాగంగానే ఈ నెల 30వ తేదీన చలో హైదరాబాద్ పేరుతో ఇంద్ర పార్క్ వద్ద బీసీల రాజకీయ యుద్ధభేరి సభను నిర్వహిస్తామని తెలియజేశారు.

## విద్యార్థి విద్యార్థినిలు వార్షిక పరీక్షలకు సంసిద్ధం కావాలి- సిఐ హరికృష్ణ







**-తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి విద్యార్థులకు మోడల్ టెస్ట్**

**-సిఐ చేతుల మీదిగా విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

**-టీజేయు విలేకర్లను అభినందించిన సీఐ ఈ హరికృష్ణ**

కమలాపూర్ తెలంగాణా పత్రిక ప్రతినిధి (నవంబర్ 27)

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎస్ ఎస్ సి మోడల్ టెస్ట్ కమలాపూర్ మండల కేంద్రం కేంద్రంలోని స్థానిక ఉమామహేశ్వరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ కు కమలాపూర్ మండల పరిధిలోని పదవ తరగతి ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు దాదాపు 300 మంది పాల్గొన్నారని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపూర్ సీఐ ఈ హరికృష్ణ హాజరై మాట్లాడుతూ మార్చి లో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులను సంసిద్ధం చేయుట కొరకు వారిలోని సృజనాత్మకతను వెలికి తీయుటకు టీజేయు కమలాపూర్ ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహించడం గొప్ప విషయమని వారిని అయన అభినందించారు. ఈ పోటీలో ప్రధమ బహుమతి కాకతీయ హై స్కూల్ విద్యార్థిని సలుపాల నేహా ద్వితీయ బహుమతి ఎంజేపి గర్ల్స్ విద్యార్థిని కుక్కల మహాలక్ష్మి, తిప్పారపు జాహ్నవి, తృతీయ బహుమతి విశ్వ భారతి హై స్కూల్ కి చెందిన విద్యార్థిని తుమ్మ శ్రీజ, ఎంజేపి బాయ్స్ స్కూల్ కి చెందిన విద్యార్థి బండి శివప్రసాద్ లు బహుమతులు గెలుచుకున్నారు. ఈ పోటీలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థినీ విద్యార్థులకు సీఐ ఈ హరికృష్ణ చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీఓ తోగరి హన్మయ్య తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామి అధ్యక్షులు పెర్క రమాకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్ర ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు, వెంగళ విజయ్, జూపాక విక్రం, కుమ్మరి ప్రకాష్, ఎండీ సందాని ఎర్రం రమేష్, పుల్ల సందీప్, డాకూరి రాజశేఖర్, ఎర్రం రంజిత్,ఎలిమి రాజు,కొలుగూరి లక్ష్మణ్, పెర్క కళ్యాణ్, స్నేహ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారామ్ రెడ్డి, మరియు మాజీ ఎంపీపి మాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన 108 పైలెట్ రిజ్వాన్ కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు అందజేత..

**-108 తెలంగాణ స్టేట్ హెడ్ సుధాకర్, హెచ్ ఆర్ హెడ్ కిషోర్..**

వీణవంక ప్రతినిధి, నవంబర్ 27 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రానికి సంబంధించిన గులాం రిజ్వాన్ 108, హెర్సయ్ అంబులెన్సు లో పైలట్ (డ్రైవర్) గా పనిచేస్తు రెండు సంవత్సరాల క్రితం గుండె పోటుతో మరణించగా, వారి కుటుంబసభ్యులకు వెంటనే 108 సంస్థ వారు వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బులు 5లక్షల రూపాయలను అందజేశారు .హైదరాబాద్ లోని సంస్థ కార్యాలయం లో వారి గురువారం కుటుంబసభ్యులకు ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 108 తెలంగాణ స్టేట్ హెడ్ సుధాకర్, హెచ్ ఆర్ హెడ్ కిరణ్ కిశోర్ వారి కుటుంబసభ్యులకు గులామ్ రిజ్వాన్ కి సంబంధించిన ఈడిఎల్ఐ అమౌంట్ 33,725 రూపాయలు,పీఫ్ పెన్షన్ 1500 రూపాయలు వారి కుటుంబసభ్యులకు అందజేశారు .ఇట్టి కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ జనార్ధన్, కరీంనగర్ జిల్లా ఆపరేషనల్ మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్, రిజ్వాన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను ఉద్దేశించి ముఖ్యనాయకులతో సమావేశం

(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల ఉద్దేశించి నాయకులు ఒక్కరొకరుగా మాట్లాడుతూ గత పాలకులను గద్దె దించడానికి ప్రస్తుత ప్రభుత్వాన్ని ఏర్పాటుకు మన సహకారం ఎంతో జరిగిందని తెలిసిన విషయమే ఇకపై గ్రామస్థాయి నుంచి తెలుగుదేశంపార్టీ పోటీ చేయాలనే ఈ కార్యక్రమ ఉద్దేశం కనుక గ్రామ మండల జిల్లా నాయకత్వం మొత్తం శ్రమించి తమతో కలిసి వచ్చే పార్టీలతో నేతలు ఎవరికి వారు సమన్వయం కుదిరించుకొని వీలైతే ఏకగ్రీవం లేదా సర్పంచులను ఉప సర్పంచ్ వార్డు మెంబర్లను గెలిపించుకొని తీసుకురావాలని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటో నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టిడిపి ఖమ్మం జిల్లా నేతలు కొండబాల కర్ణాకర్, మల్లెంపాటి అప్పారావు, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, , చెరుకూరి చలపతి రావు, రాజేశ్వరి, వనమా వాసు, మందడపు సుధాకర్, పోటు రామారావు, వాసిరెడ్డి భాస్కరరావు, కనుకుంట్ల కుమార్, ఆర్ ఎం రామయ్య, చంద్ర రవి, మందపల్లి కోటేశ్వరరావు, చలసాని ఝాన్సీ, మందపల్లి రజిని, రావుట్ల సత్యనారాయణ, రంజిత్, ప్యారిస్ వెంకన్న, తాత సుధాకర్, కీలారు సురేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల గౌరవానికి మచ్చ- కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు

**-తెలంగాణ మహిళలను రెండు వర్గాలుగా విడదీసిన ప్రజా వ్యతిరేక పాలన**

**-అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఏఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల. రాగసుధ**

నర్సంపేట నవంబర్ 27 తెలంగాణ పత్రిక





తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల హక్కులు, గౌరవాలను పక్కన పెట్టి వివక్షను అధికారిక విధానంగా మార్చుకుందని, మహిళా సంక్షేమం పేరు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, మహిళలను రెండు వర్గాలుగా విభజించి పాలిస్తూ మోసం చేస్తుందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఏఐఎఫ్ డిబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. గురువారం రోజు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఏఐఎఫ్ డిబ్ల్యు రాష్ట్ర సమావేశం స్థానిక ఓంకార్ భవన్ లో జరగగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ మాట్లాడుతూ మహిళ శక్తి పథకం కింద వడ్డీ లేని రుణాలు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీలో ప్రభుత్వం బహిరంగంగా అన్యాయం చేస్తోందని, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 4,35,364 స్వయం సహాయక సంఘాలు ఉంటే కేవలం3,57,098 స్వయం సహాయక సంఘాలకు మాత్రమే 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చిన తీరు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న కపట ప్రేమకు తీవ్రమైన వివక్షకు నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది అర్హులైన మహిళలు ఉంటే ప్రజలకు పంచాల్సిన నిధులు కేవలం కొద్ది స్వయం సహాయక సంఘాలనే ఎంపిక చేసి మిగతా స్వయం సహాయక సంఘాల మహిళలను నిరాశపరిచే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందని, ఇది మహిళల ఓట్లను దోచుకునే అతి నీచమైన రాజకీయ కుట్రని మండిపడ్డారు. అంతేకాదు ఇందిరమ్మ చీరల పంపిణీ విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రయోజనానికి వాడుకుంటుందని,ఇది కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీ రాజకీయాలకు నిదర్శనం అని, మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తూ ఇందిరమ్మ పేరుతో రాజకీయం చేస్తూ కేవలం డ్వాక్రా గ్రూపు మహిళలకు మాత్రమే ఇందిరమ్మ చీరలను అందిస్తుందని, రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలపై సమాన హక్కు కలిగి ఉంటుందని, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల లక్షలాది మహిళలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నారని,ఇది పథకం కాదు స్పష్టమైన వివక్ష అని రాజకీయ లాభం కోసం కొందరికే లాబించేలా పథకాలు పరిమితం చేస్తే అది ప్రజల నిధులను కొందరికి పంచే న్యాయ విరుద్ధ చర్య అవుతుందని అన్నారు. మహిళలను రెండు వర్గాలుగా విభజించి ఒక వర్గానికి వరాలు, మరొక వర్గానికి నిరాశ అని ఇది సంక్షేమం కాదు అని,కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలన అని,స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళల ఓట్లు దండుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి స్ట్రాటజీ ఉపయోగిస్తుందని, మహిళలను ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ, సమాజంలో అసమానత పెంచుతున్న ఈ వ్యవహారాన్ని మా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఏఐఎఫ్డి డబ్ల్యు,రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని, మహిళా శక్తిని నిజంగా గౌరవించే ప్రభుత్వం అయితే, రాష్ట్రంలోని ప్రతి మహిళకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని. ఇందిరమ్మ చీరలు ఇంటింటా అందేలా పారదర్శక పంపిణీ చేయాలని, రాజకీయ లాభాల కోసం మహిళల సంక్షేమంపై ఆటలు ఆపాలని, తెలంగాణ ఆవిర్భావమే మహిళల త్యాగాల వల్లని, వారిని తక్కువగా చూసే పాలనను తెలంగాణ మహిళలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోరని, మహిళల స్వావలంబనను అడ్డుకునే ఈ రాజకీయ కుట్రలకు అడ్డుకట్ట వేయాలని, మహిళల గౌరవం కోసం, హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని అన్నారు.

## పత్తి రైతులకు సమీపంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, నవంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పత్తి రైతుల సౌకర్యార్థం, కామారెడ్డి జిల్లా మద్నూర్ సీసీఐ సెంటర్‌కు దూరంగా ఉన్న మండలాల రైతులకు సమీపంలోని ఇతర నాలుగు సీసీఐ సెంటర్‌లలో పత్తి అమ్ముకునే వెసులుబాటు కల్పించబడిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమకు దగ్గరగా ఉన్న వేములవాడ, దౌలతాబాద్, సిద్దిపేట తోగుట్ట సీసీఐ సెంటర్‌లలో పత్తిని అమ్ముకోవచ్చునని, స్లాట్ బుకింగ్‌లో ఈ సెంటర్‌లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే, ప్రతి ఎకరాకు 7 క్వింటాళ్ల కంటే ఎక్కువ దిగుబడి వచ్చిన రైతులు, తమ వ్యవసాయ విస్తరణ అధికారి వద్దకు వెళ్లి అదనపు దిగుబడిని ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ నమోదు పూర్తయిన తర్వాత, సంబంధిత రైతులకు సీసీఐ కేంద్రాల్లో నేరుగా పత్తి అమ్ముకునే అనుమతి లభిస్తుందన్నారు.

## కోకో క్రీడల సంబరానికి సిద్ధమైన పటాన్చెరు

**-నేటి నుండి పటాన్చెరులో 44వ తెలంగాణ అండర్ 14 కోకో బాలబాలికల అంతర్ జిల్లాల ఛాంపియన్షిప్**

**-ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 27 తెలంగాణ పత్రిక



రాష్ట్ర స్థాయి క్రీడలకు పటాన్చెరు పట్టణం మరోసారి వేదికగా నిలవనుంది. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మాదానం వేదికగా నేటి నుండి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు 44వ తెలంగాణ అండర్ 14 ఖో ఖో బాల-బాలికల అంతర్ జిల్లాల చాంపియన్షిప్-2025 పోటీలు జరగనున్నాయి. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో ఖో ఖో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు గురువారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మైత్రి మైదానంలో క్రీడల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. 33 జిల్లాల నుండి తరలివచ్చే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి సదుపాయంతో పాటు అల్పాహారం, భోజనం సదుపాయాలను సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఏడాది పొడుపున వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ పోటీలకు పటాన్చెరు మైత్రి మైదానాని వేదికగా నిలుపుతున్నామని తెలిపారు. కోకో క్రీడకు మరింత ప్రాచుర్యం అందించేలా రాష్ట్రస్థాయి పోటీలు దోహదపడతాయని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

దేవరుప్పుల, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):



ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు శంకర్ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కోలుకొండలో ఓటు హక్కు వినియోగం పై కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా పాటల రూపంలో ఆయన వివరిస్తూ ఓటే మన వజ్రాయుధం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు ఒక పునాది రాయని అన్నారు. ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా డబ్బు, మద్యం, చీర, సారె వంటి వాటికి లోను కాకుండా స్వేచ్ఛమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యం సిద్ధింప చేయడానికి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నిర్వహించిన కళాజాత ప్రదర్శన ప్రజలను ఆకట్టుకొని ఆలోచింపజేసింది. కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, గట్ట గళ్ళ సంజీవ,బానోత్ గణేష్, కారుపోతుల సోమయ్య, పన్నీరు కనకరాజు, అనపర్తి సప్న, కెమిడీ కనకరాజు, మమత, చంద్రశేఖర్, రంజాన్, రంజాన్ బి, చామంతి తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ యస్ లో చేరిన సోమేష్ గౌడ్

మోతె , నవంబర్ 27 తెలంగాణ పత్రిక



గురువారం మండల పరిధిలోని రావి పహడ్ గ్రామానికి చెందిన సోమగాని సోమేశ్ గౌడ్ బి జె పి పార్టీ కి రాజీనామా చేసి బి ఆర్ యస్ పార్టీ లో కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో చేరినట్లు తెలిపారు అనంతరం సోమేశ్ గౌడ్ మాట్లాడుతు పార్టీ నిర్ణయం మేరకు నాకు అప్పగించిన పనిని క్రమ శిక్షణ తో పని చేసి పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ , కాకి సురేందర్ రెడ్డి , బిక్షం , శ్రీను , సత్యం , ప్రభంజన్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక



# బాల సాహిత్య భేరి కి ఎంపికైన విద్యార్థి సోమ రమేష్ కు అభినందనలు.

-ఎంఈఓ కోదాడ, ఎండి. సలీం షరీఫ్

కోదాడ : నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)



ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక ప్రతిష్టాత్మకంగా ఈనెల 30న ఆదివారం అంతర్జాలంలో ప్రతిష్టాత్మకంగా 13 గంటల పాటు బాలసాహిత్య భేరి పేరుతో అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం నిర్వహిస్తుంది. ఈ విశేషమైన కార్యక్రమంలో పాల్గొనటానికి తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి సోమా రమేష్ 10 వ తరగతి ఎంపిక కావడం జరిగింది. ఈ కథ, వచన కవిత్వం, గేయం, పద్యం విభాగాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు విద్యార్థిని విద్యార్థులు 101 మంది కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సోమ రమేష్ మూడు నిమిషాల పాటు కథ వినిపిస్తాడని హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, తెలుగు భాషో పాధ్యాయులు వీర బ్రహ్మాచారి, ముక్కామల జానకిరామ్, చిన్నప్ప మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థికి అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్ లర్లు, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు, ప్రఖ్యాత బాల సాహితీవేత్తలు, జాతీయ అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొంటున్నఈ అంతర్జాతీయ కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థికి అరుదైన అవకాశం కల్పించిన తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి కి తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్ కి, సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ కి ప్రకటన ద్వారా ధన్యవాదాలు తెలియజేశారు.

# కాకతీయ నగర్‌లో సీసీ రోడ్ పనులకు ప్రారంభం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 27 తెలంగాణ పత్రిక



రామచంద్రపురం డివిజన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో కాకతీయ నగర్ కాలనీలో సుమారు 44 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ పనులకు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమిపూజ చేసి ప్రారంభించారు. కాలనీలో డ్రైనేజీ పనుల కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయని వాసులు బస్తీ దర్శన్ కార్యక్రమంలో తెలిపిన నేపథ్యంలో ఈ పనులు మంజూరయ్యాయి. పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు అమృత్ సాగర్, కమిటీ సభ్యులు, నరేంద్ర బాబు, ప్రభాకర్ రెడ్డి, రాములు, శ్రీధర్‌తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిత్ర సిమెంట్ షాప్ ప్రారంభోత్సవానికి హాజరైన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా

(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు వెన్నం సుధాకర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసినటువంటి నూతన మిత్ర సిమెంట్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైనా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క సిమెంట్ షాప్ ప్రజలకి తక్కువ ధరలో అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజల్లో మంచి ఆదరణ వచ్చి దినదినం అభివృద్ధి చెందాలని సుధాకర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ బత్తుల రవికుమార్ సిరిగద్దె ఉపేందర్ పత్తి నాగేశ్వరరావు మాజీ మండల కో ఆప్షన్ షేక్ సైఫుద్దీన్ బాలాజీ మిరియాల విక్రమ్ రెడ్డి సోమనబోయిన మహేష్, యూత్ నాయకులు కుమార్,. షేక్ సైదా ఇస్లావత్ రవి మండల ఇంచార్జ్ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 27(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ పట్టణంలోని శు భం కన్వెన్షన్ హాల్ లో జరిగిన జహీరాబాద్ మండలం మల్చెల్మ గ్రామానికి చెందిన బస్వరాజ్ పటేల్ సోదరుడి కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మాజి మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి విజేందర్ రెడ్డి మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,ఇస్మాయిల్ శశి వర్ధన్ రెడ్డి తదితరులు

# గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రాలపై జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆకస్మిక తనిఖీ







-సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలపై పర్యవేక్షణ

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 27:

గోపాలపేట్ మండల పరిధిలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల తొలి విడత నామినేషన్ల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, గురువారం గోపాలపేట్, తాడిపత్రి, ఎదుల గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్, పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ప్రతి కేంద్రంలోని భద్రతా ఏర్పాట్లు, పోలీసులు నిర్వహిస్తున్న విధులు, నామినేషన్ ప్రక్రియ సాగుతున్న తీరు గురించి ఎస్పీ పూర్తి వివరణ తీసుకున్నారు. నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రతి చర్య పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనీ ఆదేశించారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రక్రియను భంగపరచాలని ప్రయత్నిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు," అని ఎస్పీ హెచ్చరించారు. వనపర్తి జిల్లాలో సెన్సిటివ్, హైసెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బందోబస్తు బలగాలు, పెట్రోలింగ్ టీంలు, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, ప్రలోభాల వంటి అనైతిక చర్యలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ సందర్భనలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, వనపర్తి సీఐ కృష్ణయ్య, గోపాలపేట్ ఎస్సై నరేష్, రేవల్లి ఎస్సై రజితతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన పార్ట్ టైం లెక్చరర్స్

-40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

( తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్నటు వంటి తోటి ఉపాధ్యాయుడైన సీతారాములు ఇటీవల మృతి చెందడంతో అతని కుటుంబానికి అండగా నిలవడానికి గురుకుల పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జినక. వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో ,రాష్ట్ర గురుకుల పార్ట్ టైం టీచర్స్ అందరు కలిసి 40 వేల రూపాయలు సేకరించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ డబ్బులను ఖమ్మం గురుకుల జడ్వో మేడం అలివేలు చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్ట్ టైం టీచర్స్ ఖమ్మం జిల్లా నాయకురాలు నురహాని ,జినక సుజాత, నాగస్వరూప, కమల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని బోధన్.ఏసీపీ శ్రీనివాస్ పరిశీలించారు

తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. నవంబర్.27.



నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని ఎరాచ్ పలి గ్రామంలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ పరిశీలించారు ఆయన వెంట రూరల్ సీఐ విజయబాబు మరియు పోలీస్ సిబ్బంది నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎటువంటి అవంచనియా సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. బోధన్ లోని నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు ఎ సి పి శ్రీనివాస్ చెప్పారు.

# మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాడుగులపల్లి మండల నాయకుల విస్తృతస్థాయి సమావేశం

-సర్పంచి ఎన్నికల్లో మండలంలో 13 గ్రామ పంచాయతీలలో గులాబీ జెండా ఎగరవేయాలి

-బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 27:(తెలంగాణ పత్రిక):-







మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా మాడుగులపల్లి మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీల వ్యవస్థ నిర్వీర్యం అయిందని. అదేవిధంగా ఆనాడు కెసిఆర్ హయాంలో గ్రామ పంచాయతీలు సంపూర్ణ అభివృద్ధిని పొంది పరిశుభ్రత గాని హరితహారం లో భాగంగా చెట్ల పెంపకం గాని సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, కంపోస్టు షెడ్లు, గ్రామీణ క్రీడా కేంద్రం, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటికలు తదితర రంగాలలో కేసీఆర్ అభివృద్ధి చేసిన విషయం మనందరికీ తెలిసిందే. అదే అభివృద్ధిని కొనసాగించాలంటే బిఆర్ఎస్ పార్టీకి, కెసిఆర్ కి మాడ్గుగులపల్లి మండలంలోని ఉన్న 13గ్రామ పంచాయతీలలో పూర్తి స్థాయిలో గెలిపించి మన మద్దతును తెలుపాలని కోరారు. అదే విధంగా ఈ మాయమాటల చేతకాని రేవంత్ ఏదైతే ఆనాడు ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలు కావచ్చు లేదా 420 హామీలు కావచ్చు ఏ ఒక్కటి కూడా అమలుపరచకుండా కాలయాపన చేసుకుంటూ తన సీఎం సీటును కాపాడుకోవడం కోసం ఇప్పటికీ దాదాపు 56 సార్లు ఢిల్లీకి వెళ్లిన విషయం మనందరికీ తెలిసిందే. అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోని క్యాబినెట్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నడుస్తోందని. ఈ చేతకాని ప్రభుత్వాన్ని చెంపపెట్టుగా మనం అన్ని గ్రామ పంచాయతీలలో గులాబీ జెండాలను ఎగురవేసి బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను గెలిపించాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలుట్ల బాబయ్య, ఎండి. మోసిన్ అలీ, మిర్యాల మధుసూదన్ రావు, జేరిపోతుల రాములు గౌడ్, కర్ర ఇంద్రారెడ్డి, మారుతి వెంకట్ రెడ్డి, కూరేళ్ల వెంకటాచారి, అలుగుబెల్లి గోవిందరెడ్డి, పద్మ ,సుధాకర్ నాయక్ అన్ని గ్రామాల మాజీ సర్పంచ్లు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ బి ఆర్ ఎస్ శాఖ అధ్యక్షులు , కార్యదర్శులు ,సోషల్ మీడియా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మేలుకో గ్రామాన్ని ఏలుకో...

-ఊరు సమస్యలు తీరాలంటే యువతలో చైతన్యం రావాలి

-యువకులతో గ్రామ అభివృద్ధి సాధ్యం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్కుటం తిరుపతి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ యువత మేలుకో గ్రామాన్ని ఏలుకో అంటూ పిలుపునిస్తూ వందమంది బడా నాయకులకన్నా పది మంది యువకులే మిన్న.. ఊరు స్థితి గతులు సమస్యలు పోవాలంటే యువకులు రాజకీయాల్లోకి రావాలి ఊరంటే కుటుంబం మనం బాగుంటే ఊరు బాగుంటది తన అనుకున్న వాళ్లకు ఏమైనా జరుగుతే తట్టుకోలేని యువత ఊరుకోసం ఎందుకు ఆలోచన చేస్తలేదు? కారణం నేను నా కుటుంబం బాగుంటే చాలు అనే స్వార్థం మన దగ్గర పెట్టుకొని ఊర్లో సమస్యలు పరిస్కారం అయితలేవ్వు అని గెలిసిన వారిని అనడం తప్పు! నీ దగ్గర వున్నా వెలకట్టలేని ఆయుధం ఓటు ఆ ఓటును నోటుకు లిక్కర్ బాటలకు అమ్ముకున్నప్పుడు గెలిసినవారిని అనడం తప్పు మిత్రమా... 24 గంటలు ఫోన్ కు పనికిరాని ముచ్చట్లు పెట్టె కంటే ఊరు సమస్యల కొరకు పెట్టి ఉంటే ఊరు సమస్యలు చిటికెలో తిరిపోయేవి తప్పు మన యువతది ఎందుకంటే యువత రాజకీయాల్లోకి రాకపోవడమే కారణం ఇప్పటికైనా యువకులు ఆలోచించి ముందుకు రావాలె రాజకీయ పార్టీ నాయకులారా ఈసారైనా యువతకు ప్రాధన్యత ఇస్తారని ఆశిస్తున్నాను

# అన్నారం వార్డులో అత్యవసర అంబులెన్స్ సేవ ప్రారంభం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 27 తెలంగాణ పత్రిక



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం వార్డులో అత్యవసర సేవల కోసం ఏర్పాటు చేసిన అంబులెన్స్ వాహనాన్ని నేడు గురువారం ప్రారంభించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి ప్రోత్సాహంతో ఈ అంబులెన్స్ ఏర్పాటు సాధ్యమైంది. అన్నారం భాజపా భూత్ కమిటీ ఆధ్వర్యంలో వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుమ్మడిదల బిజెపి మండల అధ్యక్షుడు కావలి ఐలేష్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సారా సృజనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐలేష్ మాట్లాడుతూ, "ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక కృషి వల్లే ఈ అంబులెన్స్ అన్నారం ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి వచ్చింద" అని అన్నారు. అలాగే స్థానిక కార్పొరేట్ పరిశ్రమ 261 సర్వే నంబర్‌లో రైతుల భూములను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, భూత్ అధ్యక్షులు నరసింహ, భాగయ్య, రాజు, స్వామి, పద అధికారుల కోఆర్డినేటర్ కవిత, అనిత, మండల నాయకులు అశోక్, లక్ష్మీనారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన మండల బిజెపి నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి మండల బిజెపి నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు మండల ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్దుల్ రహీం ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్ సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్ కోశాధికారిగా సిరిపురం అంజయ్య లతోపాటు నూతన కార్యవర్గ సభ్యులను బుధవారము ఎన్నుకోగా వారిని బిజెపి మండల నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్, మాజీ మండల బిజెపి అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు ఎలేందర్ సీనియర్ నాయకులు పత్తి స్వామి రాజ్ నాగరాజ్ గౌడ్ దేవేందర్ గౌడ్ నరసింహులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

-మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్

దేవరుప్పుల, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):



స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ పిలుపునిచ్చారు. గురువారం దేవరుప్పుల మండలం లోని కామారెడ్డి గూడెంలో గ్రామ శాఖ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజాబలం కలిగిన వ్యక్తి, సమర్థుడైన వారిని అభ్యర్థిగా సూచించాలని కోరారు. బరిలో నిలువాలనుకున్న అభ్యర్థుల జాబితాను కార్యకర్తల నుంచి ఆయన సేకరించారు. ఇట్టి విషయాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. సర్పంచ్ అభ్యర్థిని నియమించిన వారిని కార్యకర్తలు కష్టపడి గెలిపించుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో కష్టపడ్డ వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విజయ డైరీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ రసూల్, ఐ మిన్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకిర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుల పరుశరాములు, ఓడపెల్లి రవీందర్, దుద్దుల సత్తయ్య, పులిపంపుల భాస్కర్, మహ్మద్ షబ్బీర్, దుర్గరాజు, రాములు, యువజన నాయకులు సురేష్, మురళి, నిఖిల్, కిషన్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ యాదవ్ కూతురు వివాహంలో నూతన వధూ-వరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 27:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ టౌన్ 21వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ పట్టణ అధికార ప్రతినిధి పిన్నిబోయిన శ్రీనివాస్ యాదవ్ కూతురి వివాహం పట్టణంలో చింతపల్లి రోడ్డు లో గల బండి కన్వెన్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి వివాహ వేడుకకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రజాప్రతినిధులు, బారాస నాయకులతో కలిసి వెళ్లి నూతన వధూవరులను అక్షతలు వేసి ఆశీర్వదించారు. వారి వెంట పాల్గొన్న వారిలో ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి షోయబ్, ఐల వెంకన్న గౌడ్, మొండి కత్తి లింగన్న ,నల్లమోతు సాంబశివరావు, డి.ఎస్పి కార్యాలయ సిబ్బంది, లక్ష్మణ్, కోల నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని

రంగా రెడ్డి జిల్లా,నవంబర్ 27,( తెలంగాణ పత్రిక )





నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తవ్వివకుండా అభ్యర్థి సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని జనరల్ అబ్జర్వర్ పి.ప్రశాంత్ జీవన్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. గురువారం మొదటి దశ పోలింగ్ కు సంబంధించి గురువారం నుండి (తేదీ: 27-11-2025 నుండి 29-11-2025 వరకు) ప్రారంభమైన ఈ నేపథ్యంలో శంషాబాద్ మండలం పెద్దతుప్ర గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెద్దతుప్ర, పెద్దతుప్ర తండా, ముచ్చింతల్, మదనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మదనపల్లి, మదనపల్లి కొత్త తాండ, మదనపల్లి పాత తాండ గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ పి.ప్రశాంత్ జీవన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. జనరల్ అబ్జర్వర్ వెంట శంషాబాద్ ఎంపిడిఓ మున్ని, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది..

## యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం

తెలంగాణ పత్రిక నవంబర్ 27 ధర్మారం





భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పత్తిపాక గ్రామంలో యువ శక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ముందుగా అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ సభ ఆమోదించిందని ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని 2015 నుంచి ఏటా నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినం సంవిధాన్ దివాస్ జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగం లోని కొంత భాగం ఆ వెంటనే అమల్లోకి రాగా మిగతావి దేశ రిపబ్లిక్ గా అవతరించాక 1950 జనవరి 26వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయని అన్నారు. భారతదేశంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ పీఠాన్ని చదువుకుని సమానత్వం సౌభ్రాతృత్వంతో ప్రశాంత వాతావరణంలో ఎవరి హక్కులకు భంగం కలిగించకుండా జీవించాలనేది అంబేద్కర్ కన్నా కలలను సాకారం చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహేష్ అధ్యక్షులు సోను ఉపాధ్యక్షులు రిషి సిద్దు రాకేష్ శీను పత్తిపాక కారోబరి రవి గ్రామ యువకులు నరేష్ వంశీ ప్రదీప్ నరేందర్ సాగర్ గ్రామ ప్రజలు డైరెక్టర్ శ్రీను మైపాల్ రెడ్డి లక్ష్మణ్ లాల్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచార పత్రాలకు కఠిన నిబంధనలు

## -ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనలు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 27:






స్థానిక ఎన్నికలు సమీపిస్తుండగా ప్రచార సామాగ్రి ముద్రణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రవర్తన నియమావళిపై విస్తృతంగా అవగాహన కల్పించారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఎన్నికల ప్రచార పోస్టర్లు, కరపత్రాలు ముద్రించే సమయంలో కులం, మతం, వ్యక్తిగత విమర్శలు వంటి విషయాలను పూర్తిగా దూరం పెట్టాలని, నైతికతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. పబ్లిషర్ నుండి ఫారం%-%ఎ లో డిక్లరేషన్ తీసుకుని, ఫారం%-%ఎ, ఫారం%-%బి తో పాటు ముద్రించిన రెండు ప్రతులను కలెక్టరేట్‌కు పంపాలని సూచించారు. అలాగే ముద్రించిన కరపత్రం లేదా గోడపత్రికపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, పబ్లిషర్ పేరు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా ముద్రించాలని చెప్పారు. ముద్రించిన పేజీల సంఖ్య, వసూలైన పైకం వివరాలు ఫారం-బి లో సరిగ్గా చూపించాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



కూకట్‌పల్లి నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)

కూకట్‌పల్లి అశోక్ గార్డెన్స్‌లో గురువారం ఘనంగా జరిగిన బొడ్డు వారి వివాహ మహోత్సవంలో విశాల్ ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, గొట్టిముక్కల పాండురంగారావు, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త వధూవరుల దాంపత్య జీవితం ఆనందసౌభాగ్యాలతో, సుఖశాంతులతో నిండు నూరేళ్లపాటు కొనసాగాలని ఈ సందర్భంగా వారు ఆశీర్వదించారు.

## సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన యువ నాయకుడు బోల్లేపెల్లి అజయ్

-ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలకు విన్నపం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (తెలంగాణ పత్రిక): (నవంబర్, 27)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామానికి చెందిన యువ నాయకుడు, విద్యావేత్త బోల్లేపల్లి అజయ్ స్వతంత్ర గురువారం నామినేషన్ దాఖలు చేశాడు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడారు. పోతుగల్లు గ్రామం తరాలు మారిన..గ్రామ రూపురేకులు మారలేదని, ఎందరో మంది పాలకులు మారిన గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోతుగల్లు గ్రామ ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపిస్తే..ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను గ్రామ అభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తానని, ప్రజల ఆశలను వమ్ము చేయకుండా..గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా కొంతమంది అక్రమార్కులు ఇసుకా దందాను ప్రోత్సహిస్తూ..భూగర్భ జలాలు అడుగంటుకు పోయే విధంగా చేస్తుంటే..గ్రామంలోని కొంతమంది ఆ దందా తెర వెనుక ఉండి..పోతుగల్లు గ్రామ ప్రజలకు, రైతులకు నీటి కష్టాలు వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని, తనను సర్పంచ్ గా గెలిపిస్తే ఆ ఇసుకా దందాను పూర్తిగా అడ్డుకుంటానన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ముందుండి ప్రజలకు సేవ చేస్తానన్నారు.

## జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలో ఎంపికైన పచ్చిమట్ల రవళిని అభినందించిన

**-బీజేపీ హుస్నాబాద్ పట్టణ నాయకులు..**

హుస్నాబాద్ నవంబర్. తెలంగాణ పత్రిక. 27



హుస్నాబాద్ పట్టణానికి చెందిన పచ్చిమట్ల శ్రీనివాస్ కూతురు పచ్చిమట్ల రవళి రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలో మూడవ స్థానంలో నిలిచి, జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు రవళిని అభినందించారు. వచ్చే నెలలో జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలు ఒడిసా రాష్ట్రంలో జరుగుతున్న సందర్భంగా అక్కడికి వెళ్లడానికి రవాణా ఖర్చులకు డబ్బులు అవసరమౌతాయని బీజేపీ నాయకులకు తెలుపుగా, రవాణా ఖర్చులకు, సహాయం చేయడం జరిగింది. రవళిని అభినందించి, శాలువాతో సత్కారించి, జాతీయ స్థాయిలో గెలుపొంది, హుస్నాబాద్ ప్రాంతానికి గోప్ప పేరు, కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్ ,ఆశాడపు శ్రీనివాస్, వార్డు ప్రజలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో సిపిఐ పోటీ

**-సిపిఐ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ.**

హుస్నాబాద్ నవంబర్ . తెలంగాణ పత్రిక.27



2025 డిసెంబర్ లో జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజక వర్గంలోని కొహెడ,చిగురుమామిడి, సైదాపుర్,ఎల్కతుర్తి, భీమదేవులపల్లి, హుస్నాబాద్,అక్కన్నపెట మండలాల్లో ఉన్న అన్ని సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకుంటున్నామని సిపిఐ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేసి చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ తెలిపారు. గురువారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

విలేఖరుల సమావేశంలో నియోజకవర్గ కో కన్వీనర్ అందె స్వామి,ఆదరి శ్రీనివాస్, కోఆర్డినేటర్ కనుకుట్ల శంకర్,సిద్దిపేట జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ పాల్గొన్నారు.

## నామినేషన్ వేయాలంటే బకాయిలు చెల్లించాల్సిందే

వాంకిడి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికల వేళ పోటీదారులు బకాయిలు తీర్చడానికి పరుగులు తీస్తున్నారు. ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయాలంటే ఇంటి పన్ను, నీటి పన్ను సహా గ్రామపంచాయతీకి చెల్లించాల్సిన అన్ని బకాయిలు సున్నా ఉండాలి. ఈ నిబంధనల కారణంగా ఇప్పటివరకు పన్నులు చెల్లించని పలువురు అభ్యర్థులు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఇంటి పన్ను, నల్ల పన్ను, మరికొన్ని స్థానిక పన్నులను వెంటనే చెల్లిస్తూ క్యూల్లో నిలబడ్డారు. తమపై ఎలాంటి పెండింగ్ లేకుండా ఎన్నికల్లో అర్హత పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గ్రామపంచాయతీ అధికారులు కూడా వరుసగా వచ్చే అభ్యర్థుల నుండి పన్నులు స్వీకరిస్తూ రద్దీని నియంత్రించారు. ఎన్నికల నేపథ్యంలో ఒక్కరోజులోనే పెద్ద మొత్తంలో బకాయిలు వసూలు అయ్యాయని గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ చునర్కర్ గోవింద్, కారోబారి శంకర్ తెలిపారు. పోటీకి సిద్ధమైన అభ్యర్థులు ఇప్పుడు నామినేషన్ దాఖలుకు కూడా అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. బిజెపి మండల నాయకులు ఎలగతి సుచిత్ మరియు కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి పోర్ల శంకర్ ఉన్నారు.

# గుంతలతో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

## నాచుపల్లి గ్రామంలో రోడ్డు దుస్థితిపై ప్రజల ఆగ్రహం

కోడిమ్యాల నవంబర్ 27. తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల-జగిత్యాల ప్రధాన రహదారి నాచుపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ సమీపంలో రోడ్డు పొడవునా ఏర్పడిన రెండు భారీ గుంతలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.గుంతలను నివారించేందుకు డ్రైవర్లు ప్రయత్నించే సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గురువారం సాయంత్రం 5.35 గంటల సమయంలో తుమ్మనపల్లి గ్రామానికి చెందిన సుకన్య ద్విచక్రవాహనంపై మెట్లపల్లికి వెళ్లుతుండగా, రహదారిపై ఉన్న గుంతలను గమనించలేక వాహనం అదుపుతప్పింది. బైక్‌పై వెనుక కూర్చున్న మహిళ రోడ్డుపై పడిపోవడంతో మోకాళ్లకు తీవ్ర గాయాలు కాగా, కాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. వెంటనే అక్కడున్న ప్రజలు స్పందించి బాధితురాలిని 108



అంబులెన్స్‌లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.స్థానికులు మాట్లాడుతూ, "ఈ గుంతల వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగాయి.అధికారులు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. అని స్థానికులు తెలిపారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని" డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇదే





ప్రాంతంలో గుంతల కారణంగా స్కూటీ స్కిడ్ అవడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. మరొక బైక్ స్కిడ్ అవడంతో వెనుక కూర్చున్న యువతి మృతి చెందిన ఘటనను వారు గుర్తుచేశారు. ఈ ప్రమాదకర గుంతలను తక్షణమే పూడ్చి రహదారిని సురక్షితంగా మార్చాలని వాహనదారులు, గ్రామస్తులు సంబంధిత మండల అధికారులను కోరుతున్నారు.

# చెక్ డ్యాంను పేల్చేసింది ఇసుక మాఫియానే..

**-తక్షణం ఈ చెక్ డ్యాం పేల్చివేత కి కారణమైన వారి మీద చర్యలు తీసుకోవాలి.**

**-కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనీస ఆలోచన విధానం లేదు.**

**-జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు.**

హుజురాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల మానేరు వాగులో చెక్ డ్యాం ముమ్మాటికీ పేల్చివేతే..ఆదారాలతో సహా మీడియాకి వివరిస్తా అని జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు అవగాహన లేమితో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు..రైతులకి నష్టం జరిగేలా వ్యవహరించిన ఇసుక మాఫియా మీద ఇంత వరకు చర్యలు తీసుకోలేదు..రైతుల పక్షాన వారికి ఎల్లవేలలా



మా యువనాయకుడు శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తూ,ఎల్లవేలలా అందుబాటులో ఉంటారని రైతులు అధైర్య పడవద్దని వారు అన్నారు. ఇష్టం వచ్చినట్టు ప్రెస్ మీట్లు పెట్టడం కాదు ప్రణవ్ ఇసుక మాఫియా మీద కాంగ్రెస్ ప్రభుత్వం డీ ఈ,ఏ ఈ ఇచ్చిన కంప్లైంట్ కి ఇంతవరకు ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేయలేదు తక్షణం ఈ చెక్ డ్యాం పేల్చివేత కి కారణమైన వారి మీద చర్యలు తీస్కోని రైతులకు



న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామని వారు హెచ్చరించారు..జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్న కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్ ,జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్,మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు,బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

# నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

లక్షెట్టిపేట, నవంబర్ 27,తెలంగాణ పత్రిక :

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని గుల్లకోట, మిట్టపల్లి, సూరారం గ్రామాలకు గుల్లకోట గ్రామపంచాయతీ, పోతపల్లి, అంకతిపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలకు పోతపల్లి గ్రామపంచాయతీ, చందారం, హనుమంతుపల్లి, రంగపేట గ్రామాలకు చందారం గ్రామపంచాయతీలలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడతలో



90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించకూడదని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా



వ్యవహరించాలని తెలిపారు. అనంతరం ఇటిక్యాల గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టిన పోస్ట్ మార్టం గది నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వారి కొనుగోలు ప్రక్రియ నెలాఖరులోగా పూర్తి చేయాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి,నవంబర్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను ఈ నెల చివరి లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు ప్రక్రియ పై ఐకేపీ, సివిల్ సప్లై, ఫాక్స్, తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ** రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే వరి స్వీకరణ, తూకాలు, రవాణా తదితర చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తగిన సంచులు,



వాహనాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల వరి మొత్తం పూర్తిగా కొనుగోలు అయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు సెంటర్ల వారిగా మొత్తం కొనుగోలు ఎంత జరిగింది ఇంకా ఎంత



కొనుగోలు జరగాల్సి ఉంది, ట్యాబ్ ఎంట్రీలు , పేమెంట్, తదితర వాటి పై ఆరా తీసి ఈ నెల చివరి నాటికి అన్ని కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, సివిల్ సప్లై, ఫాక్స్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

**- వనపర్తి జిల్లాలో నామినేషన్ కేంద్రాల పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 27:





వనపర్తి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం నుంచి మొదటి దశ నామినేషన్లు ప్రారంభం కావడంతో గోపాల్ పేట్ మండల పరిధిలోని గోపాల్ పేట్, తాడిపర్తి, బుద్ధారం గ్రామాల పంచాయతీ కార్యాలయాలు, పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి, వీరాయిపల్లి నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. వీరాయిపల్లి కేంద్రంలో కలెక్టర్‌తో పాటు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మల్లయ్య బట్టు, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య కూడా నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల్లో ఓటర్ జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలి. ఫారం-1 ప్రచురణను తప్పనిసరిగా చేయాలి. ప్రతి రోజు నామినేషన్లు స్వీకరించిన వెంటనే సాయంత్రం టీ పోల్ యాప్‌లో అప్డేట్ చేయాలి అని సూచించారు. అభ్యర్థితో పాటు ప్రపోజర్, మరొక వ్యక్తి మొత్తం ముగ్గురినే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని ఆదేశించారు. ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అభ్యర్థులకు ఇచ్చే ఎక్స్పెండిచర్ బుక్లెట్‌ను రికార్డు చేసి ధ్రువీకరణ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట్ తహసిల్దార్ తిలక్ రెడ్డి, ఎంపీడీవో అయేషా, పెద్దమందడి తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో తాళ్ల పరిణత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ పై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికల లో 48 సర్పంచ్, 420 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, పారదర్శక మైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సిసి,ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాల ను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిం దని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాల పై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.18004257109లో ఫిర్యాదు చేయ వచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# Te-Poll మొబైల్ యాప్ ను ప్రతి ఓటరు డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు సౌకర్యవంతంగా ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు రూపొందించిన Te-Poll మొబైల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ Te-Poll యాప్ ద్వారా ఓటర్లు పోలింగ్ కేంద్ర వివరాలు, ఓటర్ స్లిప్పు నమోదు సమాచారం సులభంగా తెలుసుకో గలుగుతారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఓటరు అవగాహన మరియు ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియాగించుకోవాలని అన్నారు. ఈ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. గూగుల్ ప్లే స్టోర్ లింక్:https://play.google.com/store/apps/details?idRcom.cgg.gov.in.te_pol l_telugu ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగించుకుని ఓటింగ్‌లో ప్రక్రియలో పాల్గొనాలని అయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గూడూరు సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

**- నామినేషన్ వేసిన వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమూహంతో ర్యాలీగా వెళ్లి, నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్, మాజీ డిసిసి అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ రెడ్డి, మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టా వెంకన్న, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్సు బిక్షపతి భాగ్యలక్ష్మి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల యాకయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎలమందల శ్రీనివాస్, మండల కార్యదర్శి సూర గంగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గూడూరు గ్రామపంచాయతీ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి : పి . ప్రావీణ్య , జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్

సంగారెడ్డి నవంబర్ 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



సాధారణ ఎన్నికల పరిశీలకునితో కలిసి కౌలంపేట, కాశీపూర్ నామినేషన్ స్వీకరణ కేంద్రాల పరిశీలన. ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచన. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 276155 , హెల్ప్ డెస్క్ నెంబర్ 8125352721. నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం జిల్లాలోని కంది మండలం కౌలంపేట, కాశీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ ఐఏఎస్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎన్నికల నామినేషన్ దరఖాస్తు ఫారాలు, సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి అపోహలకు తావు లేకుండా రిటర్నింగ్ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థులు తప్పనిసరిగా జీరో బ్యాంక్ బ్యాలెన్స్ అకౌంట్ వివరాలను సమర్పించాలని, వాటిని కచ్చితంగా నామినేషన్ల ప్రక్రియ మూసేలోపు అందజేసేలా అభ్యర్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి వచ్చిన నామినేషన్ల దరఖాస్తు వివరాలను ఎన్నికల సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైనట్లు తెలిపారు. సంగారెడ్డి డివిజన్‌లోని ఏడు మండలాల లోని 136 గ్రామ పంచాయతీలకు సంబంధించి మొదటి విడతలో ఎన్నికలు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాలలో గురువారం ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కోసం 43 మంది రిటర్నింగ్ అధికారులు, 43 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామపంచాయతీకు సంబంధించిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నోటిఫికేషన్ అమల్లోకి వచ్చిన ప్పటి నుండి ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీమ్లు అందుబాటులోకి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రెండు టీంలు తమ పరిధి గ్రామాలలో నిరంతరం అభ్యర్థుల ఎన్నికల ప్రచార తీరు, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు కలెక్టర్ వివరించారు . ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకోడ్ జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ , హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఎవరైనా పిర్యాదులు,సందేహాలు ఉన్నట్లతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 276155, హెల్ప్ డెస్క్ నెంబర్ 8125352721లలోసంప్రదించవచ్చునని తెలిపారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ సుధీర్,తదితరులు ఉన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్ కాంపిటేషన్ లో మెడల్ సాధించి సత్తా చాటారు.



కోదాడ: నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ స్టేట్ 11వ వెయిట్ లిఫ్టింగ్ కాంపిటీషన్స్ ఈనెల 21, 22, 23 తేదీలలో హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ నందు రాష్ట్రస్థాయి పోటీల లో కోదాడ పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సత్తా చాటి ప్రతిభను కనబరిస్తూ మొత్తం 14 మెడల్స్ సాధించడం ద్వారా కోదాడ పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల రాష్ట్ర వ్యాప్తంగా గర్వకారణంగా నిలిచిందని జిల్లా స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో పాఠశాల ప్రథమ స్థానం సాధించడం విశేష గర్వకారణమని గోల్డ్ మెడల్ విజేత 10వ తరగతి ఎస్ పవిత్ర, సిల్వర్ మెడల్ విజేతలు 10,వ తరగతి కే అనుష, ఏ. వర్షిత, డి. అలేఖ్య, సర్వేశ్వరి, జిజ్ఞానేశ్వరి, 8,వ తరగతి ఎస్. పవిత్ర, బ్రాంజ్ మెడల్ విజేతలు కే. అనుష రెండు బ్రాంజ్ మెడల్స్, ఊహ వైజాగ్, ఎస్. పవిత్ర, ఏ. వర్షితలను ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు బి. సుశీల బాయి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి 14 మెడల్స్ సాధించిన సందర్భంగా విద్యార్థులకు మెడల్ సాధించడానికి విద్యార్థులకు ప్రోత్సాహం అందించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో మరెన్నో పథకాలు సాధించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించడంలో విఫలం**

తెలంగాణ పత్రిక జహీరాబాద్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 27,



మొగుడంపల్లి మండలంలోని ఇప్పేపల్లి గ్రామ బిజెపి నాయకులు మామిడిగి రాంశెట్టి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. బీసీల ఓట్లను రాజకీయ లబ్ధి కోసం వాడుకుని, తర్వాత మోసం చేసిందని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేతులె త్తేసిందని విమర్శించారు. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నటు ప్రభుత్వ పాలనా ఉందని మరియు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు, మరియు యువత కచ్చితంగా బుద్ధి చెప్తారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# హుస్నాబాద్ శ్రీ చైతన్య విద్యార్థుల రాజ్యాంగ దినోత్సవ అవగాహన ర్యాలీ




హుస్నాబాద్ నవంబర్, తెలంగాణ పత్రిక 27

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పట్టణంలోని పురవీధుల గుండా ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.రాము మాట్లాడుతూ ఖారత రాజ్యంగం గొప్పతనాన్ని వివరిస్తూ మన రాజ్యాంగం ప్రపంచంలో చాలాగొప్పదని, అత్యంత ప్రతిభావంతంగా కాలనుగుణంగా, మార్పులు చేసుకునేవిధంగా ఉన్నదని, అలాగే ప్రజా స్వామ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,ప్రతీ భారతీయుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ సౌభ్రాతృత్వం, ధర్మం, న్యాయం, హక్కులు విధుల పట్ల అవగాహన కలిగిఉండాలని, మంచి స్వేచ్ఛను కలిగిఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం మధుసూదన్ రెడ్డి, కోఆర్డినేటర్ రాంబాబు, డీన్ విజయ్, ప్రైమరీ ఇన్చార్జీలు మమత, లహారిక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## నంబాల గ్రామంలో వ్యవసాయ బావిలో బాలిక మృతదేహం లభ్యం



తెలంగాణ పత్రిక నవంబర్ 27 దండేపల్లి

దండేపల్లి మండలంలోని నంబాల గ్రామానికి చెందిన శనిగారపు మహన్విత (6) మృతదేహం లభ్యమైంది రెండు రోజుల క్రితం బాలిక అదృశ్యం కాగా దండేపల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు గురువారం ఇంటి సమీపంలోని వ్యవసాయ బావిలో మృతి దేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు ఎస్సై. తహసీనుద్దీన్ .సీఐ. రమణమూర్తి మరియు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. బాలికను హత్య చేసి వ్యవసాయ బావిలో పడేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు,

## ఇంగ్లీషు ఒలంపియాడ్ ఎడ్యుకేస్ట్ టాక్‌లో ప్రతిభ




హుజురాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)

పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో మండల స్థాయి తెలంగాణ మరియు ఎడ్యుకేస్ట్ టాక్ మండల స్థాయి పోటీలలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సమక్షంలో మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ ఇల్లందకుంట, మోడల్ స్కూల్ టేకుర్తి పాఠశాల విద్యార్థులు పెన్ పేపర్ కాంపిటీషన్ రాత పరీక్ష మరియు ఎలోకేషన్ ఉపన్యాస పోటీ నిర్వహించగా ఇల్లంతకుంట పాఠశాల నుండి ఉపన్యాస పోటీలో ఎం రచన 9వ తరగతి విద్యార్థిని ప్రథమ స్థానం సాధించి జిల్లాకి ఎంపిక కావడం జరిగినది. అలాగే పెన్ పేపర్ రాత పరీక్ష పోటీలో బి రాజేష్ 9 వ తరగతి విద్యార్థి ప్రథమ స్థానం సాధించి జిల్లాకి ఎంపిక కావడం జరిగినది.విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీమ్, ఉపాధ్యాయులు అభినందించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఇల్లందకుంట మండలంలోని ఆంగ్ల ఉపాధ్యాయులు ఆర్ వేణు గోపాల చారి,సిహెచ్ వేణు,కే సత్యం,జి కిషన్,టి ఉమాదేవి,ఎం సదానంద రెడ్డి, పి పద్మ,ఎస్ కిషన్ మరియు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## కవ్వాల్ లో ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ




జన్నారం మండల ప్రతినిధి నవంబర్27(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. గురువారం ఉదయం కవ్వాల్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రానికి కవ్వాల్, బంగారు తండా, హాస్టల్ తండా, కొత్తపేట్ గ్రామాల నుంచి ఆశావాహులు తరలివచ్చి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, నామినేషన్ దాఖలు చేశారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియలో భాగంగా బంగారు తండా నుండి సర్పంచ్ అభ్యర్థిగా ఒక్కరు, కవ్వాల్ నుండి ఒక్కరు నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్వో కుమార స్వామి, ఏఆర్ఓ రాజన్న పాల్గొన్నారు.

## సమాషాత్మక ప్రాంతాలుగా గుర్తించిన అధికారులు



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక నవంబర్ 27

ఆత్మకూర్ మండలంలోని వివిధ గ్రామాలను పరిశీలించగా ఐదు గ్రామాలు సమస్యఆత్మక గ్రామాలుగా వీటిలో రేచింతల తిప్పడంపల్లి మూలమల్ల జూరాల పిన్నంచర్ల అత్యంత క్లిష్టమైన గా గుర్తించామని ఆత్మకూరు ఎస్సై జయన్న ఎమ్మార్వో చాంద్ పాషా ఎంపీడీవో శ్రీపాద అన్నారు ఈ గ్రామాలపై అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారన్నారు

## ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతాం

(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

పిఆర్టియు టీఎస్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 30 గంటల నిరాహార దీక్షలో పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్ ఉపాధ్యాయ , ఉద్యోగ పెండింగ్ బిల్లులు పెన్షనర్స్ బకాయిలు పెండింగ్ డీఏ లు , పిఆర్సి లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిఆర్టియు టీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద తలపెట్టిన 30 గంటల నిరాహార దీక్షను రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి , సుంకర బిక్షం గౌడ్ ప్రారంభించారు . ముందుగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి దీక్షను మొదలు పెట్టామని ఈ దీక్షకు జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో హాజరై తమ మద్దతును తెలియజేస్తున్నారని ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కట్ట శేఖర్ రావు , ఆర్ రంగారావు లు పేర్కొన్నారు . దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరములు కావస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి మార్పు రాలేదని , ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర పెద్దలతో పిఆర్టియు రాష్ట్ర సంఘం , ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్




రెడ్డి , జేఏసీ నాయకత్వం ఉపాధ్యాయ , ఉద్యోగ పెండింగ్ సమస్యలపై అనేకసార్లు ప్రాతినిధ్యం చేయటం జరిగిందని అన్నారు . నెలకు 700 కోట్లు బకాయిలు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు . రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చెంది సంవత్సరం దాటినా కూడా పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించకపోవడం శోచనీయమని ఉపాధ్యాయులు దాచుకున్న జిపిఎఫ్ , టీఎస్ జిఎల్ఐ డబ్బులు , మెడికల్ బిల్లులు కూడా చెల్లించకపోవడం దురదృష్టకరమని , పెండింగ్ డిఏలు , పి ఆర్ సి ఊసే లేకుండా పోయిందని వారు పేర్కొన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో చొరవచోపకపోతే ఖమ్మం జిల్లా శాఖ చేపట్టిన నిరాహార నిరాహార దీక్ష రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి నాంది పలుకుతుందని తెలిపారు . నెలకు 700 కోట్లు చొప్పున కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ బిల్లులు అన్నింటిని రెండు మూడు



దఫాల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు . దీక్షా కార్యక్రమానికి పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోత్కూరి మధు , కే వెంకట నరసయ్య , మాజీ జిల్లా అధ్యక్షులు కెవిఎస్ చలపతిరావు , ఏఐఎఫ్టీవో ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్ , మాస పత్రిక ఉపసంపాదకులు కేవీ రమణ , ఎడిటోరియల్ సభ్యులు జీవీ రమణ లు తమ సంఘీభావాన్ని తెలపగా 30 గంటల దీక్షలో జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కట్ట శేఖర్ రావు ఆర్ రంగారావు , మాజీ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి విజయ్ అమృత్ కుమార్ , ఆర్ బ్రహ్మారెడ్డి , జిల్లా బాధ్యులు టీ రత్నకుమార్ , సిహెచ్ వి రవికుమార్ , జి కిరణ్ కుమార్ , డి వినోద్ కుమార్ , రాష్ట్ర బాధ్యులు డి వెంకటేశ్వరరావు , ఎస్.కె మదార్ , రెబ్బా శ్రీనివాస రావు , టీ హుస్సేన్ , మహిళా బాధ్యురాలు ఎస్.కె చాంద్ బేగం లు పాల్గొన్నారు .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి మండలం కూసుమంచి గ్రామానికి చెందిన వెలుగు రిపోర్టర్ అంతోటి రాము -సరిత దంపతుల జేష్ఠ కుమార్తె మేఘన జాయ్స్ వివాహం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో అనుముల దశ్వంత్ రెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం జరిగింది.ఈ వివాహం వేడుకకు ముఖ్య అతిధిగా హాజరైన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నూతన వధూవరులు మేఘన జాయ్స్,వివేంద్రకు మార్ లను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ,మాజీ జెడ్పిటిసి వరప్రసాద్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు



యాచారం నవంబర్ 27(తెలంగాణ పత్రిక ):-

యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన గోలి వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులు గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి 56 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.తమ స్నేహితులలో ఒకరైన వెంకటేష్ చనిపోవడం తమను ఎంతో కలచివేసిందని అన్నారు.మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు,మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కుమ్మర శాలివాహన నూతన కమిటీ ఏకగ్రీవం ఎన్నిక

-శాలివాన సంఘం అధ్యక్షుడు కె.రాందాస్

తెలంగాణ షత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 27:

పెబ్బేర్ మండలం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంతు రావు, ప్రధాన కార్యదర్శి దయానంద పిలుపుమేరకు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం లో పెబ్బేరు మండల శాలివాహన సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన శాలివాహన సంగం. గౌరవ అధ్యక్షులు. కె.బాలస్వామి, గ్రామ అధ్యక్షుడిగా కె.రాందాస్, ఉపాధ్యక్షులుగా బుచ్చన్న,



పెంటయ్య, శివుడు ప్రధాన కార్యదర్శిగా కె.పరుశరాముడు, కార్యదర్శి శివాజీ ప్రకాష్, బాలకృష్ణ, కోశాధికారిగా రాముడు, సోషల్ మీడియా ఇన్చార్జి సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ కుమ్మర శాలివాహనులు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్నారు, మనమందరం ఐకతగా ఉండి ఏకతాటిగా ముందుకు వచ్చి ప్రతి గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసుకొని మనమందరం ఒక ఐక్యతగా ఉండి జిల్లాల్లో కమిటీలు వేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి మన ఐక్యతను చాటుదామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో. పెబ్బేరు మండల శాలివాహన కమిటీ గౌరవ సలహాదారులు సూర్యవంశం పరుశరాముడు. మండల కమిటీ అధ్యక్షుడు. సూర్యవంశం. హర్షవర్ధన్. పెబ్బేరు టౌన్ కమిటీ అధ్యక్షుడు సూర్యవంశం నాగన్న, మండల ప్రచార కార్యదర్శి సూర్యవంశం ధర్మతేజ, రాముడు, కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జాగృతి జనం బాటలో కవిత నిజాంసాగర్ ప్రాజెక్టుపై రైతుల ఆందోళనలు వెలుగులోకి

జుక్కల్ ఆర్.సి, నవంబర్ 27 (తెలంగాణ దినపత్రిక)

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలో నిర్వహించిన జాగృతి జనం బాట పర్యటనలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజాంసాగర్ ప్రాజెక్టు, జుక్కల్ సాగునీటి సమస్యలపై ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కవిత మాట్లాడుతూజుక్కల్ చెరువుల ద్వారా 22,000 ఎకరాలు, కౌలాస్ నాల ద్వారా 9,000 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో నీటి లభ్యత తగ్గిపోతోందని తెలిపారు. జుక్కల్ ప్రాంతానికి 40,000 ఎకరాలకు నీరు అందించాలంటే వడ్డేపల్లి-నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిగా అమలు కావాలని పేర్కొన్నారు. నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు భూమి సేకరణ పూర్తికాకుండానే ప్రారంభించడం వల్ల గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆమె



విమర్శించారు. నిర్మాణానికి కావలసిన 200 ఎకరాల భూమి ఇప్పటికీ సేకరించలేదని, రైతులు ఎకరానికి రూ 50 లక్షలు లేదా ప్రత్యామ్నాయ భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. 476 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ప్రాజెక్టుకు ఇప్పటివరకు కేవలం రూ 64 లక్షలు మాత్రమే విడుదల కావడం ప్రజాధన దుర్వినియోగమని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తయ్యేలా అవసరమైన నిధులను ఒకేసారి విడుదల చేయాలని కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులను కోరారు.



అనంతరం ఆమె నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. 1923లో నిర్మితమైన ఈ 100 ఏళ్ల వారసత్వ ప్రాజెక్టు పూడిక కారణంగా నీటి నిల్వ సామర్థ్యం 30 టిఎంసిల నుంచి 11 టిఎంసి లకు పడిపోయిందని, మరమ్మత్తుల ద్వారా 17 టీఎంసీలు ఉందని అయినా కూడా మళ్లీ పూడిక ద్వారా నేను నిల్వ ఉండడం లేదన్నారు నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గుటికే రాజశేఖర్, ఆదిల్ నాయకులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
నవంబర్ 28 2025
కరీంనగర్



# కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పటి నుండి గ్రామాలలో అభివృద్ధి నిలిచిపోయింది

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నల్లబెల్లి నవంబర్ 27 తెలంగాణ పత్రిక





సర్పంచ్ ఎన్నికలలో భాగంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నల్లబెల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ సందర్భంగా మాట్లాడుతూ...నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను బిఆర్ ఎస్ పార్టీ గెలవాలి.. అధికార పార్టీ నాయకులతో గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో జరిగిన అభివృద్ధి శూన్యం.. నియోజకవర్గంలో నేను శాసనసభ్యునిగా చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతుంది.. కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పటినుండి గ్రామాలలో అభివృద్ధి నిలిచిపోయింది.. నేను శాసనసభ్యుడిగా నియోజకవర్గ అభివృద్ధికోసం నేను తెచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోలేని అసమర్థుడు ఇప్పుడున్న ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధికి కావలిసిన మౌలిక వసతులను,రోడ్లు,విద్య,వైద్యం,సాగు,తాగునీటి,వసతులను సంపూర్ణంగా అందుబాటులోకి తెచ్చాను అభివృద్ధిపైనా అవగాహనలేని, అధికార పార్టీ నాయకులు బలమైన ప్రతిపక్షంగా ప్రజలకోసం నిత్యం పనిచేస్తున్నా మన పార్టీ అభ్యర్థులను ప్రజలు తప్పకుండా గెలిపిస్తారు.. నల్లబెల్లి మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను మండలంలో అబివృద్ధి చేసిన బిఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి. గెలిచిన ఎమ్మెల్యే కాంట్రాక్టు పనులకోసం,కమిషన్ల కోసం మండలాన్ని విధ్వంసం చేయబోతున్నాడు,ప్రజలు జాగ్రత్తగా ఓటువేయాలి గ్రామా మండల నాయకులు సమన్వయంతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేయాలి రాబోయే ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం,భవిష్యత్తులో గ్రామాలను మనమే అభివృద్ధి చేస్తాం రాబోయే రోజుల్లో రాజకీయాలు ఏవిధంగా ఉన్నా,నా తుది శ్వాస విడిచే వరకు మండల ప్రజలతోనే నా రాజకీయ జీవితం కొనసాగుతుంది..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, పాక్స్ ఛైర్మెన్, క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ నాయకులు,మాజీ ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ఇంచార్జ్ నాయకులు,యూత్ నాయకులు,అన్ని గ్రామాల పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# సమన్వయంతో పని చేస్తేనే అభ్యర్థుల విజయం తేలికవుతుంది ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 27, తెలంగాణ పత్రిక.



అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గ్రామపంచాయతీ ఎన్నికలు వచ్చే నెల 11, 14, 17 తేదీలలో జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయ లక్ష్యంతో చంద్రుగొండ మండలంలోని SR గార్డెన్స్ అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందేలా చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును వివరించాలని సూచించారు అభ్యర్థుల విజయమే గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు..

## వెల్దండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ నామినేషన్ దాఖలు

**-నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 27



వెల్దండ గ్రామ పంచాయతీ సర్పంచి అభ్యర్థి గా పోటీ చేస్తున్న మట్ట యాదమ్మ నామినేషన్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా గెలిచిన వారు రాబోయే మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి మెలిసి అభివృద్ధి సాధించు కోవాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని వార్డు సభ్యులు,సర్పంచులుగా గెలిపించుకుంటే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధించే అవకాశాలు ఉంటాయి. అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యేగా వారికి పూర్తి స్థాయిలో సహకరిస్తాను. మంత్రుల దగ్గరికి వెళ్ళి వత్తిడి తెచ్చి నిధులు సాధించి అభివృద్ధి చేసుకుంటాం. కల్వకుర్తిని అభివృద్ధి చేశాను.ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది. గ్రామాలు, కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందితే నాకు తృప్తి, కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.మన ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారు. ఇంకో 10 ఏండ్లు ఆయనే సీఎంగా ఉంటారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను మెజార్టీ గ్రామ పంచాయతీలలో గెలిపించుకొని ఆయనకు బహుమతిగా ఇవ్వడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతి రెడ్డి, బచ్చు రామకృష్ణ ,సంజీవ్ కుమార్ ,మట్ట వెంకటయ్య గౌడ్, సురేందర్ రెడ్డి ,ఎర్ర శీను ముదిరాజ్ కృష్ణ ముదిరాజ్ శ్రీనివాస్ రెడ్డి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థులకు యువజన కాంగ్రెస్ నాయకుడు బోడెపూడి రాజా పెద్ద సంఖ్యలో ఆర్థిక సహాయం

**-జిల్లా రాజకీయాల్లో అలజడి రేపుతున్న ఉదార నిర్ణయం**

(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)



ఖమ్మం జిల్లా రాజకీయ వర్గాల్లో కొత్త చైతన్యం నింపుతూ, యువజన కాంగ్రెస్ నాయకుడు బోడెపూడి రాజా అన్న మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామీణ అభివృద్ధిలో నాయకుల పాత్ర ఎంతో కీలకమని భావించిన ఆయన, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులను ప్రోత్సహించేందుకు తన తరపున ఒక్క అభ్యర్థికి ?50,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రకటించారు.ప్రాంతీయ నాయకత్వాన్ని బలపరచి, గ్రామస్థాయి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలనే దృక్పథంతో తీసుకున్న ఈ నిర్ణయం ప్రస్తుతం జిల్లాలో విశేష చర్చనీయాంశమైంది. యువత రాజకీయాల్లో ముందుకు రావాలంటే ప్రోత్సాహం అవసరమని, సామాన్య కుటుంబాల నుంచి ప్రజాప్రతినిధులు ఎదగడానికి ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతుందని బోడెపూడి రాజా అన్న అభిప్రాయపడ్డారు.జిల్లాలో ఎన్నో గ్రామాల్లో అభ్యర్థులు ఎన్నికల ఖర్చులు భరించలేక వెనుకపడుతున్న పరిస్థితిని గమనించిన ఆయన, "సామాన్య అభ్యర్థి కూడా ధైర్యంగా పోటీ చేసేలా చేయడం నా బాధ్యత" అని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం పూర్తిగా పారదర్శకంగా, అర్హులైన అభ్యర్థులకు మాత్రమే అందజేయబడుతుందని వెల్లడించారు. తన నిర్ణయం జిల్లాలోని యువ నాయకులకు, గ్రామస్థాయి రాజకీయాలకు కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తుందని కాంగ్రెస్ వర్గాలు స్పందిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ఇది తీసుకున్న కీలక అడుగుగా పరిశీలిస్తున్నారు.

# ఈనెల 30న చలో హైదరాబాద్ బీసీల యుద్ధభేరి సభను విజయవంతం చేద్దాం

**-కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుట్ర పూరితంగానే బీసీల రిజర్వ్ స్థానాలను జనరల్ కు మళ్లించారు...**

**-ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు ఉద్యమాన్ని ఆపేదిలేదు...**

**-బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట నవంబర్ 27 తెలంగాణ పత్రిక



గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను నిట్టనిలువున తగ్గించి బీసీలను రాజకీయ సమాధి చేయడం కోసం కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని వారి కుట్రల ఫలితంగానే 60 శాతం ఉన్న బీసీలకు 17 శాతం కూడా రిజర్వేషన్లు దక్కకుండా పోయాని బీసీ జేఏసీ చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోపించారు. గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ జీవో నెంబర్ 46 తో 17 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంతో కేవలం 276 సర్పంచ్ స్థానాలు మాత్రమే బీసీలకు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు వేలకు పైగా బీసీ సర్పంచ్ స్థానాలకు గండి కొట్టి బీసీలకు రావలసిన రిజర్వ్ స్థానాలను జనరల్ స్థానంలో కేటాయించి తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా అధిపత్య కులాల రాజ్యాన్ని గ్రామస్థాయి నుండి తీసుకువచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు రాష్ట్రంలో 30 మండలాల్లో ఒక్క గ్రామపంచాయతీ కూడా బీసీలకు రిజర్వు కాలేదని అంతేకాకుండా 80 మండలాల్లో అరకొర ఒకటి రెండు మాత్రమే రిజర్వ్ అయ్యాయని మరికొన్ని గ్రామపంచాయతీలకు ఒక్క గ్రామపంచాయతీ కూడా బీసీలకు రిజర్వ్ కాలేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికే తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ఈ నెల 30న చలో హైదరాబాద్ పేరుతో ఇందిరాపార్క్ వద్ద జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ మేధావులు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బీసీ ల రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని ద్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరు రవి ముదిరాజ్, జిల్లా వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా నాయకులు బుర్ర సుదర్శన్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజ్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్, మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగంగా చెత్త కాల్చినందుకు 1000 రూపాయలు జరిమానా

తుర్కయంజాల్ మున్సిపాలిటీ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక ):-





తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్ లోగల ఓ కంపెనీలో బుధవారం బహిరంగ ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చినందుకు 1000 రూపాయలు జరిమానా విధించారు.బ్రాహ్మణపల్లి నుండి తొర్రూరు వెళ్లే ప్రధాన రోడ్డులో పలు చిన్న పరిశ్రమలు తరచూ ప్లాస్టిక్ కాల్చుతున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న సానిటేషన్ ఇన్స్పెక్టర్ వనిత హుటాహుటిన బయలుదేరి సంబంధిత యజమానులకు జరిమానా విధించారు.మరోసారి చెత్త కాల్చితే భారీ జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు మాలోతు రామ్ లాల్, తేజావత్ శత్రు నాయక్



నల్లబెల్లి నవంబర్ 27 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ మాజీ సర్పంచ్ తేజవత్ శత్రు నాయక్ అర్వయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాలోతు రామ్ లాల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.దనియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోటే సాధ్యమవుతుంది.తండాలను, గ్రామాలను అభివృద్ధి చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది వీరితోపాటు శనిగరం, నందిగామ ,బిలియా నాయక్ తండా కు చెందిన పలువురు యువకులు వైనాల రమేష్, నీలం సమత్ రాజు, ఇస్లావత్ సంగులాల్ ,ఇస్లావత్ శ్రీకాంత్ ,ఇస్లావత్ నాగరాజు ,ఇస్లావత్ రాజేందర్ ,ఇస్లావత్ మున్న , యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరినారు.ఈ కార్యక్రమంలో , మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, పాక్స్ ఛైర్మెన్, క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ నాయకులు,మాజీ ఎంపిటిసిలు,సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌదర్ గూడ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించిన తాళ్ల భార్గవి శ్రీనివాస్.



రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 207 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ సతీమణి తాళ్ల భార్గవి శ్రీనివాస్ నామినేషన్ పత్రాలను ఎలక్షన్ రిటర్నింగ్ అధికారికి గురువారం నాడు సమర్పించారు. చౌదరిగూడ గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిన తాళ్ల శ్రీనివాస్ గౌడ్ కు గ్రామంలో మంచి పట్టు ఉండడంతో ఈసారి బరిలోకి దిగారు. గతంలో నర్కుడ, చౌదరిగుడ ఉమ్మడి గ్రామపంచాయతీలో వార్డు సభ్యునిగా పనిచేసిన అనుభవం, రాజకీయ చైతన్యం,గ్రామ సమస్యలు పరిష్కరించడంలో అనుభవం కలిగిన తాళ్ల భార్గవి శ్రీనివాస్ ఈసారి గెలుపు బీమా తో ఉన్నారు. అధికారం తోడైతే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి చౌదరిగుడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచి మండలంలోనే ఆదర్శ గ్రామంగా నిలుపుతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్ తాళ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు బీజేపీ పార్టీలో చేరిక

నర్సంపేట నవంబర్ 27 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గం,నల్లబెల్లి మండలం ఆసరవెల్లి గ్రామ బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుండబోయిన తిరుపతి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీ నిధులతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రహించి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి,మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి గౌడ్,ఆసరవెల్లి గ్రామ పార్టీ నాయకులు హుసేన్,కిషన్,సుమన్,వీరన్న,స్వామి,రాజకుమార్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసఫ్స్ సీసీఆర్ విద్యా నిలయంలో 19వ సీఎస్ఏ క్రీడా పోటీలు.



కోదాడ : నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలోని సెయింట్ జోసఫ్స్ సీసీఆర్ విద్యా నిలయంలో నిర్వహించిన 19వ సీఎస్ఏ జాతీయ స్థాయి క్రీడా పోటీలు రెండవ రోజు గురువారం ఉత్సాహంగా, పోటాపోటీగా జరిగాయి. ప్రిన్సిపాల్ ఆన్ జ్యోతి పర్యవేక్షణలో క్రీడాల కన్వీనర్ సిస్టర్ ఉడుముల శౌరీలు, కరస్పాండెంట్ సిస్టర్ నక్షత్రం రెండో రోజు క్రీడలను ప్రారంభించారు.?సీనియర్, జూనియర్ విభాగాలలో వాలీబాల్, బాస్కెట్‌బాల్, కోకో, కబడ్డీ, త్రోబాల్, అథ్లెటిక్స్‌లోనూ క్రీడాకారులు సత్తా చాటారు. జాతీయ స్థాయిలో ఇటువంటి క్రీడలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, స్నేహభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని కన్వీనర్ ప్రొవెన్షియల్ మంగళగిరి ఉడుముల శౌరీలు తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ,కర్ణాటక, తమిళనాడు నుంచి వచ్చిన విద్యార్థులు ఒకే వేదికపై తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. క్రీడలను చూసేందుకు ప్రేక్షకులు భారీగా పాఠశాలకు తరలిరావడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొన్నది.

## జమ్మిబండను అనుకొని వైన్ షాప్ ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య

**–బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు**

(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం : నిబంధనల ప్రకారం బడి , గుడి , మసీద్ , కాలేజ్ , ప్రార్థనస్థలల దగ్గరలో మద్యం షాపులు ఏర్పాటు చేయకూడదని నిబంధనలు ఉన్న అధికార పార్టీ అండదండలతో ఖమ్మం నగరానికి ఎంతో ప్రాశస్త్యం గల హిందువుల పవిత్రస్థలమైన "జమ్మి బండ " ను ఆనుకొని వైన్ షాప్ ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య అని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు అన్నారు . స్థానిక ప్రజలనుండి , భక్తులనుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతున్న వైన్ షాప్ ఏర్పాటుకు ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారని ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు . ఇది ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు .

## జడ్పీ హైస్కూల్లో బీరు సీసాలు : అమరచింత

వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక నవంబర్ 27



మండల కేంద్రంలోఅమరచింత మండల కేంద్రంలో మునిసిపాలిటీలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బీర్ సీసాలు మద్యం బాటిల్ లు పడి ఉన్నాయని అమరచింత మండల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తెలిపారు. మద్యం ప్రియులు పాఠశాలలను కూడా రెస్టారెంట్ దాబాల వాడుతున్నారని దీనిని నివారించాలని ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో రాత్రులు పోలీసులు పర్యవేక్షించి మద్యం సేవించే వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు.

## ఘనంగా సిపిఐ నాయకుడి జన్మదిన వేడుకలు.



రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 27 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని సిపిఐ పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి జన్మదిన వేడుకలు భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు సమక్షంలో అంగరంగ వైభవంగ జరిగాయి. ఈ వేడుకలలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పనుగంటి పర్వతాలు , జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి , శేరిలింగంపల్లి మండల కార్యదర్శి చందు యాదవ్, ప్రవీణ్ గౌడ్, రాజు గౌడ్,ఏఐటీయూసీ కార్యదర్శి గిలక రాజు, భవన నిర్మాణ కార్మిక సంగం మండల కార్యదర్శి నరేష్ నాయక్, శీను తదితరులు పాల్గొన్నారు.

## మోగిన ఎన్నికల నగారా! గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం షురూ

వాంకిడి,నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):-

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామపంచాయతీలో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేయదలచిన అభ్యర్థుల కోసం నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.

**మూడు విడతల్లో పోలింగ్**

రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం ప్రకారం, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించబడనున్నాయి:

డిసెంబర్ 11 – తొలి విడత పోలింగ్
డిసెంబర్ 14 – రెండో విడత పోలింగ్
డిసెంబర్ 17 – మూడో విడత పోలింగ్

మూడు విడత నామినేషన్లు
నామినేషన్ తేదీలు
మొదటి విడత నామినేషన్లు: నవంబర్ 27 నుండి
రెండో విడత నామినేషన్లు:
నవంబర్ 30 నుండి మూడో విడత నవంబర్ నుండి

**అభ్యర్థులు తప్పనిసరిగా కలిగి ఉండవలసిన పత్రాలు**

– సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయదలచిన అభ్యర్థులు క్రింది దస్తావజాలు సిద్ధం చేసుకోవాలి:






– అవసరమైన పత్రాలు / షరతులు
–కుల ధ్రువీకరణ పత్రం
(జనరల్ కేటగిరీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు కూడా సమర్పించాలి)
– ఇంటి పన్ను –నల్లా బిల్లులు పూర్తి చెల్లింపు
–అభ్యర్థి పేరుపై ఉన్న గృహ పన్ను, నల్లా పన్నులు పూర్తిగా చెల్లించి ఉండాలి.
– ప్రపోజర్ (బలపరిచే వ్యక్తి) టాక్స్ చెల్లింపు
బలపరిచే వ్యక్తి కూడా ఇంటి టాక్స్, నల్లా బిల్లులు చెల్లించి ఉండాలి.
– గ్రామ పంచాయతీ నుండి
ఏ ప్రభుత్వ బకాయిలు లేకుండా బకాయి లేనిది ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి.
– నామినేషన్ పత్రాలు
ఎంపీడీఓ కార్యాలయంలో లభ్యమయ్యే నామినేషన్ పత్రాలను సరిగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నింపాలి.
– అభ్యర్థి బ్యాంకులో కొత్తగా బ్యాంక్ అకౌంట్ తెరవాలి.
అఫీడవిట్ లో ఖాళీలు ఉంటే నామినేషన్ తిరస్కరించబడుతుందని రిటర్న్ అధికారులు పేర్కొన్నారు.

**బలపరిచే వ్యక్తి అర్హత**

– సర్పంచ్ అభ్యర్థిని బలపరిచే వ్యక్తి అదే గ్రామ పంచాయతీ ఓటర్ అయి ఉండాలి.
– వార్డు సభ్యుడిని బలపరిచే వ్యక్తి అదే వార్డు ఓటర్ అయి ఉండాలి.

ఈ సారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం నిబంధన ఎత్తి వేయడంతో
పోటీ చేసే ఆశావాహులు పెరిగే అవకాశం ఉన్నది.

# నెక్కొండలో బెల్ట్‌షాపుల బీభత్సం

**-బ్రాండ్ షాప్ ఎదుటే కుప్పకూలిన మద్యం ప్రియుడు**

నర్సంపేట/నెక్కొండ నవంబర్ 27 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలు ఉన్నా, అమలు మట్టికరిసిపోతున్న ఉదాహరణగా ఉదయం జరిగింది. అధికారిక బ్రాండ్ షాపులు తెరుచుకోగానే, గ్రామాల్లో నడుస్తున్న బెల్ట్ షాపుల వద్ద అప్పటికే మద్యం పొంగిపొర్లుతుండగా, అక్కడే తాగిన ఓ మద్యం ప్రియుడు బ్రాండ్ షాప్ ముందు స్పృహ కోల్పోయి కుప్పకూలిపోయాడు.




ఇంత అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు ఎవరి ఆశీర్వాదంతో? రోజూ ఇదే దృశ్యం జరుగుతున్నా అధికారుల కళ్లకు మాత్రం కనపడటం లేదు. పక్కనే పోలీస్ బీట్ ఉండగా కూడా బెల్ట్‌షాపులు సెలవులేకుండా పనిచేయడం ప్రజల్లో ఆగ్రహానికి గురిచేస్తోంది. ప్రజలు ఒకటే మాటు "ప్రభుత్వం మాటలు ఒకటే కానీ నెక్కొండలో చర్యలు మాత్రం ఎక్కడ?" ఈ అరాచకాన్ని ఆపడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# పేదలపై అధికారుల దౌర్జన్యాన్ని ఖండించిన సిపిఐ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 27 :

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఇందిరమ్మ ఫేజ్–2లో నివసిస్తున్న పేద ప్రజలపై అధికారుల కక్షసాధింపు, ప్రక్క ప్రాంత కాలనీ అధ్యక్షుల ఫిర్యాదుల పేరుతో జరుగుతున్న వేధింపులు సరికాదని సిపిఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా పేదలను భయభ్రాంతులకు గురిచేస్తూ, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలపై సిపిఐ నేతలు సోమవారం ఇందిరమ్మ ఫేజ్–2లో పర్యటించారు. అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్



కమిషనర్ శామ్ సుందర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు యేసు రత్నం, బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ "బలహీనులపై బలవంతులు బలప్రయోగం చేయడం తగదన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో పేదలనే టార్గెట్ చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. బుధవారం ఒక పేద టైలర్ సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న చిన్న డబ్బాను అధికారులు తొలగించడం అన్యాయమని విమర్శించారు. రోడ్డు వెడల్పు అవసరమైతే అందరికీ సమానంగా అమలు చేయాలే కాని పేదలపైనే కక్ష సాధింపు చేయడాన్ని సిపిఐ పార్టీ సహించదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఫేజ్–2 పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి, కుమార్, తులసి, చంద్రవతి, వెంకటేష్, లక్ష్మి, చందు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు వీరలక్ష్మీకి నివాళులర్పించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట నవంబర్ 27 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన అత్తగారు ధోని వీరలక్ష్మీ నేడు మరణించగా ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పి వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధోని చేరాలు తోపాటు కుటుంబ సభ్యులను ఓదార్చిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ



కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, 5వ వార్డు అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, నర్సంపేట పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కీసరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..

## మొగిలిపాక గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పులి పలుపుల రాములు గౌడు ఎన్నిక.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 27.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి పలుపుల రాములు గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచి అభ్యర్థిగా నిర్ణయించినారు. నిర్ణయము జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించినారు. అభ్యర్థి మీడియాతో మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ గ్రామ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు,మొగిలి పాక గ్రామ ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించాలని మీకు అందుబాటులో ఉంటానని గ్రామ అభివృద్ధిని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వారి ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేపిస్తానని మాట్లాడినారు.




## గుడివాడ అలంకార్ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో కేపీహెచ్‌బీ నాయకులు

కూకట్‌పల్లి నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)



నూతనంగా ఏర్పాటు చేసిన గుడివాడ అలంకార్ రెస్టారెంట్ ను కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు గురువారం సందర్శించి యజమాని మిన్నును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్, కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ ప్రభృతులకు నిర్వాహకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘం ప్రతినిధులు, జనసేన, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి పీపీసీ, రైస్ మిల్లుల పై అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆకస్మిక తనిఖీలు

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):





వనపర్తి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గురువారం ఆయన ఘనపూర్ మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం (పీపీసీ)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో లభ్యమవుతున్న సౌకర్యాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, ధాన్యం సేకరణలో ఏ చిన్న పొరపాట్లకు తావు ఉండకూడదని అధికారులు, సిబ్బందికి స్పష్టం చేశారు. ధాన్యాన్ని తూకం లోపం లేకుండా ఖచ్చితంగా కొనుగోలు చేయాలని, రైతుల నుండి తీసుకున్న ధాన్యానికి సంబంధించిన ట్యాబ్ ఎంట్రీని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన సంబంధిత మిల్లులకు మాత్రమే తరలించాలని, రవాణా కాంట్రాక్టర్లు ఎలాంటి ఆలస్యం చేయకుండా ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలన్నారు. పీపీసీలలో రిజిస్టర్‌లను సమగ్రంగా నిర్వహించి, సీరియల్ నంబర్ ప్రకారం ధాన్యం లిఫ్టింగ్ జరగాలని ఆదేశించారు. తరువాత ఆయన ఘనపూర్ మండలంలోని లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును కూడా తనిఖీ చేసి, మిల్లుకు చేరిన ధాన్యం లోడ్లను పరిశీలించారు. మిల్లుల వద్ద లారీలు ఎక్కువసేపు నిల్వ ఉండకూడదని, ఆలస్యం లేకుండా వెంటనే అన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని మిల్లు యజమానులకు ఆదేశించారు. లారీలు నిల్వ ఉండే సమయాన్ని తగ్గించడం ద్వారా ధాన్యం రవాణా ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందన్నారు.

## ఖమ్మం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ

- కలిసొచ్చే పార్టీలతో పొత్తు
- ఖమ్మం పార్లమెంటు కన్వీనర్
- వాసిరెడ్డి రామనాథం కార్యకర్తలకు పిలుపు

ఖమ్మం నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)





ఖమ్మం నగరం: తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరపున అన్ని పంచాయతీలు వార్డులలో పోటీ చేయడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉంది. కలిసి వచ్చే పార్టీలతో పొత్తుకు వెళ్లడానికి వీలుంటుందని ప్రతి మండలం నుండి అన్ని గ్రామ పంచాయతీలలో పోటీ చేసి గెలుపొందే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం సందేశం ఇచ్చారు ఈ సందేశంలో ఒక్కొక్క నాయకులు మాట్లాడుతూ గత పాలకులను గద్దె దించడానికి ప్రస్తుత ప్రభుత్వాన్ని ఏర్పాటుకు మన సహకారం ఎంతో జరిగిందని తెలిసిన విషయమే ఇకపై గ్రామస్థాయి నుంచి తెలుగుదేశంపార్టీ పోటీ చేయాలనే ఈ కార్యక్రమ ఉద్దేశం కనుక గ్రామ మండల జిల్లా నాయకత్వం మొత్తం శ్రమించి తమతో కలిసి వచ్చే పార్టీలతో నేతలు ఎవరికి వారు సమన్వయం కుదిరించుకొని వీలైతే ఏకగ్రీవం లేదా సర్పంచులను ఉప సర్పంచ్ వార్డు మెంబర్లను గెలిపించుకొని తీసుకురావాలని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటో నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఖమ్మం జిల్లా నేతలు కొండబాల కర్ణాకర్, మల్లెంపాటి అప్పారావు, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, , చెరుకూరి చలపతి రావు,రాజేశ్వరి, వనమా వాసు, మండదపు సుధాకర్, పోటు రామారావు, వాసిరెడ్డి భాస్కరరావు, కనుకుంట్ల కుమార్, ఆర్ ఎం రామయ్య, చంద్ర రవి, మందపల్లి కోటేశ్వరరావు, చలసాని ఝాన్సీ, మందపల్లి రజిని, రావుట్ల సత్యనారాయణ, రంజిత్, ప్యారిస్ వెంకన్న, తాత సుధాకర్, కీలారు సురేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామి ఆలయంలో ఎస్పీఎఫ్ సిబ్బంది అదనపు నియామకం

వేములవాడ, నవంబర్,27,తెలంగాణ పత్రిక.





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భద్రతా పరంగా ఎస్పీఎఫ్ సిబ్బందిని అదనంగా నియమించారు. ఇందులో హెడ్ కానిస్టేబుల్ ఇద్దరు.కానిస్టేబుల్ 10 మంది సేవలోకి చేరారు.కొత్తగా నియమితులైన ఎస్పీఎఫ్ సిబ్బంది ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం మండపంలో ఆలయ అర్చకులు వేదపారాయణం చేస్తూ ఆశీర్వచనాలు అందించారు.ఆలయ ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవి సిబ్బందికి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సన్నిధిలో విధులు శ్రద్ధగా, క్రమశిక్షణగా నిర్వహించాలని భద్రత పటిష్టత ఉండాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ కమాండెంట్ సి. జంగయ్య, ఏఎస్ఐ డి. తిరుపతిరెడ్డి, సిహెచ్. మహేందర్, అలాగే ఆలయ పర్యవేక్షకులు రాజేందర్, గొట్టం గిరి పాల్గొన్నారు.

## సాయి బాలాజీ పార్ బాయిల్డ్ మోడ్రన్ రైస్ మిల్ కార్మికుల ప్రాణాలతో చలగాటం

- వరి పొట్టు బూడిదను ఎత్తడానికి వెళ్లిన ముగ్గురు కార్మికులు కాళ్లు చేతులు కాల్చుకుని హాస్పటల్ పాలాయే
- రైస్ మిల్లు పై కఠిన చర్యలు తీసుకొని కార్మికులను ఆదుకోవాలి

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) నవంబర్ 27






సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సాయి బాలాజీ పార్ బాయిల్డ్ మోడ్రన్ రైస్ మిల్ నిర్లక్ష్యానికి ముగ్గురు కార్మికులు చనిపోయే పరిస్థితి ఏర్పడింది చావు తప్పి కాళ్ళు చేతులు కాల్చుకొని హాస్పటల్ పాలైన సంఘటన హుజూర్ నగర్ లో జరిగింది వివరాల్లోకెళితే రైస్ మిల్లులో కాలిన వరి పొట్టు బూడిద వచ్చే మిషన్ వద్ద ఎప్పుడూ ఒక కార్మికుడు ఉండి వాటర్ చల్లుతూ దానిని చల్లారుస్తూ ఉండాలి. యాజమాన్యం ఒక కార్మికుని జీతం ఇవ్వడం గగనమై అత్యాశకు ఆ బూడిదను అలానే స్టాప్ చేయడంతో బూడిద ఎత్తుకోవడానికి వచ్చిన కార్మికుల కాళ్లు చేతులు కాల్చుకొని హాస్పటల్ పాలైన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా సాయి బాలాజీ పార్ బాయిల్డ్ రైస్ మిల్ యాజమాన్యం కార్మికులకు అందించాల్సిన పరికరాలైన హెల్మెట్, బ్లౌజులు, గ్లౌజులు, కళ్లద్దాలు కార్మికుల రక్షణ పరికరాలను అందించకుండానే వారిని పనికి పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు అదే కాలిన బూడిద లో పడి ప్రాణాలు పోతే కార్మికుల పరిస్థితి ఏమిటని ప్రమాదంలో ప్రాణాలతో బయట పడ్డ దుర్గ (30), ఫిరోజ్ (37), జానీ బేగం (30) కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలిన గాయాలతో కార్మికులు అల్లాడుతుంటే వారి చర్మం ఊడిపోతుంటే చూడలేని పరిస్థితి కార్మికుల రక్షణకు బాధ్యత తీసుకోవాల్సిన యాజమాన్యం వాళ్ల రక్షణను మరిచి వారి చేత పనిచేయుచున రైస్ మిల్లు పై కఠిన చర్యలు తీసుకొని కార్మికులను ఆదుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి.

## బోధన్ మండలం పెంటాఖుర్దు గ్రామ పంచాయతీ క్యాంపులో జరిగిన సంఘటన

తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. నవంబర్. 27.



విలేకరిని అవమానించిన సెక్రటరీనామినేషన్ ఆఫీసులో అధికార దురహంకారం బహిర్గతం! నామినేషన్ల స్వీకరణ కొనసాగుతున్న సందర్భంలో స్థానిక నామినేషన్ ఆఫీసు వద్ద ఓ విలేకరిని సెక్రటరీ అవమానించిన ఘటన కలకలం రేపింది. సమాచారాన్ని సేకరించేందుకు వచ్చిన విలేకరిని చూసిన సెక్రటరీ, "మా స్టాప్ మాటే చాలు ఇక్కడ మీ రూల్స్ పనికిరావు" ఎన్నికల ప్రక్రియ పై ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించేందుకు మీడియా అక్కడికి వెళ్లగా, అధికార ధోరణితో మాట్లాడిన సెక్రటరీ ప్రవర్తనపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్రను అవమానించేలా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. ఈ ఘటనపై ఎన్నికల నిర్వాహకులు స్పందించాలని మీడియా వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికార పదవి ఉందన్న భావనతో ఉద్యోగులు వ్యవహరించకూడదని, ఇలాంటి దురుసు ప్రవర్తన తిరగరాకూడదని జర్నలిస్టులు కోరుతున్నారు.మొత్తం ఘటన నామినేషన్ ఆఫీసులోని అధికార దురహంకారాన్ని బయటపెట్టిన సెక్రెటరీ ఉదయ్ భాస్కర్

## కోటగిరి మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా ఆర్ ఎల్ సి బషీర్



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 27.

కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలకు సందర్శించిన నిజామాబాద్ జిల్లా ఆర్ఎల్సి బషీర్ బుధవారం నాడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మైనార్టీ పాఠశాల విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. పిల్లలకు భారత రాజ్యాంగం ముఖ్య ఉద్దేశాన్ని క్లుప్తంగా వివరించారు. ఇటీవల బోధన్ లోని విజయ మేరీ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ఇన్ స్పైర్ అవార్డులో విజ్ఞాన్ మేళలో మంచి నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులను మైనార్టీ ఉపాధ్యాయులను అభినందించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో అద్భుత ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పిఈటి ని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ కాలిక్ ఉపాధ్యాయ బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో సరస్వతి విగ్రహా ఆవిష్కరణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో గురువారం రోజున సరస్వతీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విద్యార్థులచే నిర్వహించారు అనంతరం ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ జరిగ సరస్వతి దేవి విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పి వారి జీవితాలను ఉన్నత శిఖరాలకు చేయాలని ఇట్టి సరస్వతి విగ్రహ ఆవిష్కరణ నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి బచ్చు రాంప్రసాద్ చేపూరి కిషన్ పంతుల వారి పద్మజ చాత్రబోయిన దేవరాజు తోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన బండ రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అబ్దుల్ రహీంని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షులు బండ రమేష్ శాలువాతో సన్మానించి ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్ సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్ కోశాధికారిగా సిరిపురం అంజయ్య లతోపాటు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ ఖో ఖో జట్టుకు ఎంపిక

తెలంగాణ పత్రిక నవంబర్ 27 జగిత్యాల జిల్లా ప్రతినిధి



సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సిహెచ్.మైత్రి. రాష్ట్ర స్థాయి జూనియర్ ఖో ఖో జట్టుకు ఎంపికైనట్టుగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రవీందర్ తెలిపారు ఈనెల 28 నుండి 30 తేదీ వరకూ మెదక్ జిల్లా పటాన్ చెరువులో మూడు రోజుల పాటు జరిగే టోర్నమెంట్ వీరూ పాల్గొంటారు వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానో పాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## జడ్పీ హైస్కూల్లో బీరు సీసాలు అమరచింత

వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక నవంబర్ 27



మండల కేంద్రంలోఅమరచింత మండల కేంద్రంలో మునిసిపాలిటీలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బీర్ సీసాలు మద్యం బాటిల్ లు పడి ఉన్నాయని అమరచింత మండల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తెలిపారు. మద్యం ప్రియులు పాఠశాలలను కూడా రెస్టారెంట్ దాబాల వాడుతున్నారని దీనిని నివారించాలని ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో రాత్రులు పోలీసులు పర్యవేక్షించి మద్యం సేవించే వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు

## సర్పంచి అభ్యర్థిగా ఏర్పుల వెంకటేశంను ప్రకటించిన గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు 27.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కలసి గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశంను సర్పంచి అభ్యర్థిగా తీర్మానం చేస్తూ గ్రామ శాఖ నిర్ణయించినది. సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థిగా నా పేరు ప్రకటించినందుకు గ్రామ శాఖ నాయకులకు గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. వేములకొండ గ్రామ ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించి నన్ను ఆశీర్వదించాలని పేరుపేరునా మీడియా ద్వారా గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపినారు.గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ద్వారా నిధులు తీసుకొచ్చి గ్రామాభివృద్ధికి గ్రామ శాఖ కమిటీ సభ్యుల సమక్షంలో గ్రామ పెద్దల సమక్షంలో అభివృద్ధి చేస్తానని మాట్లాడినారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందడిలో బీఆర్ఎస్ బలోపేతం నిజాం సాగర్‌లో 25 మంది కొత్తగా చేరిక




జుక్కల్ ఆర్. సి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)

నిజాంసాగర్ మండల కేంద్రంలో స్థానిక ఎన్నికల సందర్భంగా పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జుక్కల్ మాజీ శాసనసభ్యులు హనుమంత్ షిండే హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో నిర్వహణ, ప్రజలతో అనుసంధానం వంటి అంశాల పై నాయకులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా అచ్చంపేట గ్రామానికి చెందిన 25 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక ప్రకటించారు. కొత్తగా చేరిన వారికి షిండే పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వేగవంతత కోసం బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, మనోహర్, సత్యనారాయణ, రమేష్ గౌడ్, విజయ్, మరపల్లి రాములు, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుడిలా పని చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ గత 22 మాసాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రతి గడపకు ఆ సంక్షేమ పథకం అందిందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలని తద్వారా మండల కేంద్రంలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు కష్టపడిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అధిష్టానం అన్నివేళలా అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ రైతు భరోసా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ప్రతి పల్లె పట్టణ కేంద్రాలలో ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడు లేనివిధంగా ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు అదేవిధంగా పేదవాడు కూడా సన్న బియ్యం తినాలని ఆలోచనతో సన్నబ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలకు ముందుకు వెళ్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములను కాపాడండి, కానా మేట్‌లో అక్రమ నిర్మాణాల పై కలకలం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 27,(తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి మండలం కానా మేట్ ప్రాంతంలో ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలు మరోసారి వివాదాస్పదం అయ్యాయి. స్థానికుల సమాచారం ప్రకారం, సర్వే నంబర్లు 41/12, 41/13, ప్లాట్ నంబర్లు 7, 8, 9, లకు చెందిన సుమారు 600 గజాల ప్రభుత్వ అసైన్డ్ భూమిపై కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల బలపట్టు తో అక్రమంగా మూడంతస్తుల స్లాబులు వేసి నిర్మాణాలు చేపట్టుతున్నారు. అక్రమంగా స్లాబులు వేసిన ఘటనతో స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి. ఈ అసైన్డ్ భూములు ప్రభుత్వానికి చెందినవని, వీటిపై ఏ విధమైన ప్రైవేట్ నిర్మాణాలు చట్టవిరుద్ధమని తెలిసినా కూడా, రహస్యంగా ఉండే వ్యవస్థను ఉపయోగించుకొని కొంతమంది వ్యక్తులు రాత్రి పూటలలోనే పనులు చేపడుతున్నట్లు స్థానికులు తెలిపారు. అదేవిధంగా, నిర్మాణ స్థలంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతుల బోర్డులు, టౌన్ ప్లానింగ్ అధికారుల గుర్తింపులు లేకుండా వేగంగా పనులు సాగటం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అని స్థానికుల ఆరోపణ.. అక్రమ నిర్మాణాలను అరికట్టడం బాధ్యతగా భావించాల్సిన రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఏ చర్యలు తీసుకోకపోవడం స్థానికులలో అనుమానాలు రేకెత్తిస్తోంది. స్థానికుల మాటల్లో. ప్రభుత్వ భూముల్లో కబ్జాలు జరుగుతున్న, ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరం. డబ్బు, ప్రభావం ఉన్నవారికి మాత్రమే న్యాయం జరుగుతోందా? అని ప్రశ్నిస్తున్నారు. తహసిల్దార్ గారికి వినతి పత్రం ఇచ్చిన స్థానికులు. ఈ సమస్యను అత్యంత ప్రాముఖ్యంగా గుర్తిస్తూ, ఈరోజు స్థానికులు, శేరిలింగంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు ఆధారాలు అందజేస్తూ స్థానికులు కోరిన డిమాండ్లు : ప్రభుత్వ భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలి.. నిర్మాణం చేస్తున్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసి రక్షణ చర్యలు తీసుకోవాలి.. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి. చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన, చేపడతామని స్థానికుల హెచ్చరిక వినతి పత్రం సమర్పించిన తరువాత స్థానికులు తెలిపిన వివరాలు, తక్షణమే పనులను ఆపకపోతే, ఈ విషయం జిల్లా కలెక్టర్ గారి దృష్టిని తీసుకువెళ్లేందుకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం. అవసరం అయితే నిర్మాణ వద్దనే ఆందోళన చేపట్టాల్సి వస్తుందని అని అన్నారు.ప్రభుత్వ అసైన్డ్ భూములు అసలు పేదలకు కేటాయించినవే. అవి అక్రమంగా ప్రైవేట్ నిర్మాణాలకు ఉపయోగిస్తే, అది ప్రభుత్వ ఆస్తికి మాత్రమే కాకుండా సామాజిక న్యాయానికి కూడా భంగం కలిగిస్తుంది. ఇలాంటి అక్రమాలను అరికట్టకపోతే, భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో భూకబ్జాలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్న స్థానికులు. ఈ ఘటనపై స్థానికుల నుండి పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టాలి, తప్పుదారిన వెళుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట నవంబర్ 27 తెలంగాణ పత్రిక



సర్పంచ్ ఎన్నికలలో భాగంగా నల్లబెల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దుగ్గొండి మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ...ఈ సందర్భంగా మాట్లాడుతూ...బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలి ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ 17 శాతం రిజర్వేషన్ కూడా నేడు బీసీలకు ఇవ్వలేదు... గత రెండు సంవత్సరాలుగా గ్రామాలను అభివృద్ధి చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో ఓటు అడిగే హక్కు లేదు. కేసీఆర్ పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి గ్రామాల అభివృద్ధి జరిగింది,మన నర్సంపేట నియోజకవర్గం లో బలహీనవర్గాలకు 54 శాతం సర్పంచ్లను, ఎంపీటీసీలను, జడ్పీటీసీ లను,సహకార సంస్థ చైర్మన్, లను చేసింది బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రిజర్వేషన్లు అంత డ్రామా పాత పద్ధతిలోనే పాత రిజర్వేషన్ ప్రకారం ఓట్లు పెట్టాలని కోర్టు చెబితే బీసీలకు కొన్ని మండలాలలో ఒక్క స్థానం కూడా ఇవ్వలేదు లేదు. కాంగ్రెస్ పార్టీ పైన బీసీలు అంతా ఆగ్రహంతో ఉన్నారు ఆగ్రహంతో ఉన్నారు, యూరియా బస్తా దొరకక రైతులు అరి గోసపడ్డారు... స్థానిక నాయకులు కానీ,అధికార పార్టీ ఎమ్మెల్యే గాని ఒక్కరు కూడా పట్టించుకోలేదు , ఫోన్ చేసి ఒక లారీ కూడా అదనంగా తెప్పించ లేదు ప్రజలను రైతులను రోడ్లమీదకి లాగింది కాంగ్రెస్ పార్టీ అన్ని పథకాలు రైతుల ముందు ప్రవేశపెట్టింది కేసీఆర్ ప్రభుత్వం రైతులకు నష్టం జరిగితే ప్రతి ఇంటింటికి నష్టపరిహారం అందించింది కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఆశించిన దిగుబడి రాలేదు మన ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటల పరిశీలన అని హెలికాప్టర్లో వచ్చాడు, హనుమకొండ కలెక్టరేట్లో దిగిండు, అరగంట ఫోటోలకు వీడియోలకు ఫోజులిచ్చిండు, తిరిగి ప్రయాణమై వెళ్ళిపోయాడు, పైసా నష్టపరిహారం ఇచ్చే దిక్కులేదు ,ఆనాడు 33 శాతం మాత్రమే లోబడి కూడా ఉంటే నష్టపరిహారం అందించి రాజకీయాలను పక్కకు పెట్టి రైతుబిడ్డగా , ఆనాడు మీ బిడ్డగా, నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు, కెసిఆర్ జ్వరంతో ఉన్నప్పుడు ఉగాది పండుగ నాడు దుగ్గొండి మండలం పంట చేనులలో నష్టపోయిన పంటను చూపించి రైతులను ఓదార్చింది బిఆర్ఎస్ పార్టీ మంత్రులు వాళ్ళు హెలికాప్టర్ లోనే తిరుగుతారు కలెక్టర్ ఆఫీస్ కి వస్తారు, ఎమ్మెల్యే రైతుల గురించి మాట్లాడడు రైతుల గురించి మాట్లాడే వాళ్ళు అధికార పార్టీ నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లాలలో నర్సంపేటలో ఒక్కరు కూడా లేరు...ఏ రైతైన 50 శాతం సబ్సిడీ ఇచ్చేటువంటి కంకి కోసే కొడవలి నుంచి మొదలు పెడితే 25 లక్షల హార్వెస్టర్ కి కూడా 50% పథకాన్ని మన కెసిఆర్ గారి ప్రభుత్వంలో 75 కోట్ల రూపాయలతో వ్యవసాయ యాంత్రికరణ పథకం తీసుకురావడం జరిగింది నర్సంపేట నియోజకవర్గం రైతుల కొరకు15 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయితే 60 కోట్ల రూపాయలు మునిగిపోయాయి దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పుణ్యాన రైతులకు మన ప్రాంతానికి వచ్చినటువంటి బహుమానం ఇది, రైతుల పరంగా పాలన పడిపోయింది పంటల ధరలు దిక్కులేదు, అందులో ప్రధానంగా ఐకెపి గ్రూపులకు ఇవ్వాలని వివో సంఘాలకు ఇవ్వాలని ఊర్లో ఉన్న మహిళలందరికీ లబ్ధి చేకూరుతుందని , కమిషన్ వచ్చే కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇస్తున్నారు. ఎన్ని వేలమంది మహిళలు ఆర్థికంగా నష్టపోతున్నారనేది ఒకసారి ఆలోచించాలి, ప్రతి మహిళకు నెలకు 2500 అని చెప్పారు, కాంగ్రెస్ బాకీ కార్డు మన ఇంటింటికి పంచాం, మళ్లీ వస్తది బాకీ కార్డు, పోల్ చిట్టికి అంటించి ప్రతి ఇంటింటికి, అక్క చేతుల రైతన్న చేతుల, నిరుద్యోగ తమ్ముళ్ల చేతుల, వికలాంగుల సోదరుల చేతుల, రైతన్నల చేతుల పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున కోరుతున్నాను...ఈ కార్యక్రమంలో మాజీ వైస్ జెడ్పీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ,మాజీ పాక్స్ ఛైర్మెన్లు,నియోజకవర్గ యూత్ కన్వీనర్,క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ నాయకులు,మాజీ ఎంపిటిసిలు,సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు,అన్ని గ్రామాల పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

- మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం
- ప్రజా సమస్యలపై గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర.
- భూగర్భ డ్రైనేజీ,సీసీ రోడ్ల,మంచి నీటి పైప్ లైన్ల పనులు త్వరలోనే చేపడతామని హామీ.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 27.



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామం లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి తెలిపారు. రాయదుర్గం గ్రామం లోనీ ప్రజలు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఈ రోజు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలతో కలిసి సమస్యలపై ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ పాదయాత్ర చేశారు .ప్రధానంగా పురాతన భూగర్భ డ్రైనేజి పైపులైన్‌లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పైపులు దెబ్బతినడం వల్ల డ్రైనేజి నీరు తరచుగా నిలిచిపోతూ,డ్రైనేజి నీరు ఓవర్‌ఫ్లో ఇళ్లలోకి చేరి రోజువారీ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.పురాతన నీటి భూగర్భ డ్రైనేజి పైపులైన్‌లను ఆధునిక పైపులైన్‌లతో మార్చి, భూగర్భ డ్రైనేజి పైపులైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.వీటితో పాటు పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకుఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు ఆదేశించారు.పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. పురాతన నీటి పైపులైన్‌లను ఆధునిక పైపులైన్‌లతో మార్చి, నీటి సరఫరా వ్యవస్థ మెరుగుపరిచి పరిపుష్టమైన మంచినీటి సరఫరా కోసం కొత్త మోటార్‌లు %ఢ% పంప్‌హౌస్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యుఎస్ డీజీఎం నరేందర్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఈఈ శిరీష, ఏ ఏం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి, ఎంటమాలజీ ఏఈ తనూజ, సీనియర్ నాయకులు అనిల్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, నందు ,కృష్ణ ముదిరాజ్, కృష్ణ యాదవ్, నరేందర్ యాదవ్, శ్యామ్ యాదవ్, మహేందర్,సురేందర్, అశోక్, సురేష్, దయాకర్, తిరుపతి,దుర్గా రామ్, సతీష్ గౌడ్, శ్రీశైలం, శామ్లెట్ రాజు, గణేష్, రాజేందర్, ప్రవీణ్, ఇందిరా, శ్రీను, రాజు, యాదయ్య, గోవిందా, వాసులు,జి.హెచ్.ఎం.సి అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి ,, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు